విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 1-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ47

విశాలాంధ్ర

704993

ANDHRA PRADESH ★ HYDERABAD.

తిరుమలపై
అన్నపూర్ణ క్యాంటీన్
9-4-76 న ప్రారంభం
ఏడుకొండల వానిని నిత్యం సందర్శించే లక్షలాది యాత్రికులకు అపూర్వ సౌకర్యం. శుచి, రుచిగల శాకాహార భోజనం, కాఫీ ఫలహారాలు అందరికీ అందుబాటులో వుండే ధరలకు లభిస్తాయి. పరిశుభ్రత, మర్యాద, మన్నన మా ప్రత్యేకత

సంపుటి 25 సంచిక 347 | విజయవాడ 6—4—76 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

ఇదీలోకం

డ్రైవరూ, వంతెన మీది నుంచి కాకుండా మరోలాగైనా కాల్వ దాటించు బాబూ!

ఆయుధ పరిశ్రమ ఏర్పాటుకు ఈజిప్టుకు ఫ్రాన్సు సహాయం

సాదత్ వెల్లడి

పారిస్, ఏప్రిల్ 5

ఆయుధ పరిశ్రమ నిర్మాణానికి ఫ్రాన్సు ఈజిప్టుకు సహాయం చేయగలదని ఈజిప్టు అధ్యక్షులు సాదత్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఫ్రెంచి అధ్యక్షులు గిస్కార్డు డిస్టాంగ్‌తో చర్చలు జరిపిన అనంతరం సాదత్ విలేకరులతో మాట్లాడుతూ ఆయుధ పరిశ్రమ నిర్మాణంపై ఫ్రాన్స్ ఈజిప్టులు త్వరలో ఒప్పందాలు చేసుకోగలవని అన్నారు.

ఈ విషయంపట్ల ఫ్రాన్స్ ఎంతో అవగాహన ప్రదర్శించిందని ఫ్రాన్సుతో విస్తృత సహకారం ఏర్పాటు చేసుకుంటామని ఆయన అన్నారు.

ఇక్కడ ఈజిప్టు జాతీయులనుద్దేశించి ప్రసంగిస్తూ ఈజిప్టు రేవులలో సోవియట్ నౌకల సౌకర్యాలను రద్దుచేశామని ధృవీకరించారు.

సి-130 రవాణా విమానాలతోపాటు నూతన ఆయుధాలను సరఫరా చేయవలసిందిగా అమెరికాను కోరామని అన్నారు. కచ్చితంగా ఎలాంటి ఆయుధాలు సరఫరా చేయాలన్న విషయంపై ఫ్రెంచి అధ్యక్షునితో చర్చలు జరపలేదని అన్నారు. ఈ విషయంపై గతంలోనే చర్చలు జరిపామని కొన్ని ఒప్పందాలను కూడా కుదుర్చుకున్నామని అన్నారు.

లెబనాన్ అధ్యక్షుని రాజీనామాకు విజ్ఞప్తి

లెబనాన్‌లో ప్రస్తుతం ఏర్పడిన వివాదానికి పరిష్కారం సాధించే నిమిత్తం రాజీనామా చేయవలసిందిగా లెబనాన్ అధ్యక్షునికి శ్రీ సాదత్ విజ్ఞప్తి చేశారు.

లెబనాన్ సమస్య పరిష్కారానికి ఫ్రాన్సు చొరవను తాము బలపరుస్తామని అన్నారు.

మైనర్ ఇరిగేషన్ చెరువుకు శంకుస్థాపన

భృంగరాజ పర్వతం సమీపంలో

కాకినాడ, ఏప్రిల్ 3

తూర్పుగోదావరిజిల్లాలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కింద 4 గిరిజన అభివృద్ధి బ్లాకులకు రు. 17½ లక్షలు మంజూరు చేసినట్లు గిరిజన, హరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి మొన్న తెలిపారు.

ఆయన మొన్న మధ్యాహ్నం ఇక్కడికి 125 కిలోమీటర్ల దూరంలో భృంగరాజ పర్వతం సమీపంలో రు. 18 000 ఖర్చుతో నిర్మించనున్న చిన్నతరహా నీటిపారుదల చెరువుకు శంకుస్థాపన చేశారు.

1976-77 కు గాను రాష్ట్రానికి గిరిజనాభివృద్ధి కింద కేంద్రం రు. 1½ కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలియజేశారు.

సభకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ యు. వి. రాఘవేంద్రరావు కూడా మాట్లాడారు.

ఈ సందర్భంగా 342.5 ఎకరాలకు 81 మంది గిరిజనులకు మంత్రి పట్టాలు ప్రదానం చేశారు. రాజవొమ్మంగి బి. డి. వో. శ్రీ నరసింహస్వామి వందన సమర్పణ చేశారు.

వగడాలపేట మత్స్యకారుల సహకార సొసైటీ

కాకినాడ తాలూకా, తూరంగి శివారు, వగడాలపేట మెరైన్ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ రిజిష్టరు కాబడిన సందర్భంలో యీనెల 1న ప్రథమ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర మత్స్య పారిశ్రామికుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ మల్లాడి స్వామి అధ్యక్షత వహించారు. ఫిషరీస్ టెక్నాలజిస్టు శ్రీ పి. సూర్యనారాయణ రాజు ప్రారంభోత్సవం చేశారు.

సొసైటీలవల్ల సభ్యులకు చేకూరే సదుపాయాలు, సంఘ ఆవశ్యకతలను గురించి తూరంగి సర్పంచ్ శ్రీ ఎ. వి. ఎస్. సత్యనారాయణరాజు, సాగరి ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ అధ్యక్షులు శ్రీ కర్రి సత్యం, ఫిషరీస్ జూనియర్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఆర్. ఆర్. సింగ్ వివరించారు.

130 మంది సభ్యులుగల ఈ సొసైటీకి అధ్యక్షులుగా శ్రీ గేదెల బుల్లిరాజు ఉపాధ్యక్షులుగా శ్రీ నూకాని అప్పాయి, డైరెక్టర్లుగా శ్రీయుతులు మోపా సత్యం, గరికిన చిన కామరాజు, గంపను ముసలయ్య, గరికిన కాశివ్వాయి, గేదెల అప్పాయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ ఎ. వి. ఎస్. సత్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు. (వి వి)

వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతులకు సన్మానం

హరిజన మహాసభల సందర్భంగా

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 5

రాష్ట్ర రాజధానిలో మూడు రోజులపాటు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న హరిజన మహాసభల సందర్భంగా ఏప్రిల్ 11 వ తేదీన జంటనగరాలలో వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతులకు సన్మానం జరుపుతున్నట్లు నేడిక్కడ సాంఘిక సంక్షేమశాఖమంత్రి మహాసభల కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ భట్టం శ్రీరామమూర్తి వెల్లడించారు.

మంత్రి శ్రీ భట్టం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతులు సన్మానానికి కుటుంబ సభ్యుల సమేతంగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఏప్రిల్ 10, 11, 12 తేదీలలో జరిగే యీ మహాసభలు ప్రముఖ సినీ తారలు యిచ్చే సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణలుగా వుంటాయని మూడు రోజుల ప్రదర్శన వివరాలను వివరించారు.

శ్రీ రాజబాబు, శ్రీ చలం, శ్రీమతి సూర్యకాంతం, సినీ రచయిత శ్రీ మోదుకూరి జాన్సన్‌ల హరిజన సాంఘిక సమస్యలు యితివృత్తంగా గల నాటకాలను ప్రదర్శించనున్నట్లు మంత్రి చెప్పారు.

ఏప్రిల్ 11 వ తేదీన "మంచంమీద మనిషి" నాటకను రాజబాబు ప్రదర్శిస్తున్నారు.

అదే రోజు పద్మనాభం "పేరిగాడు రాజంట" అన్న నాటకాన్ని వేస్తున్నారు.

"ఊరి ఉమ్మడి బ్రతుకులు" పేరుతో శ్రీ వి. ఎస్. రావు వ్రాసిన నాటకాన్ని చలం బృందం 12వ తేదీన ప్రదర్శిస్తున్నారు. అదే రోజు మోదుకూరి జాన్సన్ వ్రాసిన "విద్వెన మెట్లు" నాటకను ఆయన దర్శకత్వంలోనె నటులు కృష్ణ, విజయనిర్మల, జగ్గయ్య, పద్మనాభం, అల్లు రామలింగయ్య రావుగోపాలరావు, పేకేటిలు ప్రదర్శిస్తారు.

జయదేవి, రాధాకుమారి, రావి కొండలరావులు పాల్గొనే "హక్కుదారులు" డ్రామానుకూడా సూర్యకాంతం ఏప్రిల్ 14వ తేదీన ప్రదర్శిస్తారని శ్రీ భట్టం శ్రీరామమూర్తి వివరించారు.

మహాసభలకు శ్రీ జగ్‌జీవన్‌రామ్

హరిజన మహాసభల ముగింపు ఉపన్యాసానికి కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ హాజరవుతున్నట్లు ఇక్కడ ఆహ్వాన సంఘ కార్యనిర్వాహక సంఘ అధ్యక్షులు మంత్రి భట్టం శ్రీరామమూర్తి తెలియజేశారు.

మహాసభను ఏప్రిల్ 10 వ తేదీన లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను స్పీకర్ శ్రీ రేగాల దశరథరామిరెడ్డి ప్రారంభిస్తారు.

సాయంత్రం యు. ఎస్. దేవర్ చే ప్రారంభోత్సవం చేయబడే సెమినార్‌కు గవర్నరు శ్రీ సుఖాడియా అధ్యక్షత వహిస్తారు. శ్రీ శ్రీమన్నారాయణ ప్రధాన అతిథిగా హాజరవుతారు.

11వ తేదీ మహాసభకు కేంద్ర హోంశాఖమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి సభకు అధ్యక్షత వహిస్తారు.

బీహార్ గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే సావనీర్‌ను విడుదల చేస్తారు.

సాంస్కృతికోత్సవాల ప్రారంభానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య హాజరవుతారు. సభకు కేంద్ర పౌర సరఫరాల డిప్యూటీ మంత్రి శ్రీ వెంకటస్వామి అధ్యక్షత వహిస్తారు.

పొదిలి స్టేట్‌బ్యాంకుచే అప్పుల మంజూరు

పొదిలి, ఏప్రిల్ 5

20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఇటీవల పొదిలి స్టేట్ బ్యాంకు షెడ్యూలు కులాలవారికి, వెనకబడిన తరగతుల వారికి యితర బలహీన వర్గాలకు యిటీవలు, 62½ వేలు అప్పు మంజూరు చేసింది.

ఆ రోజున అప్పు మంజూరు పత్రాలను (4 శాతం వడ్డీ రేటుతో) యీ పంపిణీ చేశారు.

సైకిల్ రిక్షాలకు రు. 12 వేలు, వెదురు బుట్టలు అల్లేవారికి రు. 18 వేలు, శ్రీ సంక్షేమ పథకం క్రింద రు 2600, రైతులకు ఎద్దులు, బండ్లకు రు. 2500, పాడి పశువులకు రు. 10 వేలు. 4 మంది హరిజనులకు పాడిపశువులకుగాను రు 13600 ఋణాలుగా అందజేశారు.

సిహనౌక్ రాజీనామా ఆమోదం

లండన్ ఏప్రిల్ 6

కాంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ రాజీనామా చేశారని, ఆయన రాజీనామాను మంత్రివర్గం ఆమోదించిందని నాంపెన్ రేడియో తెలియజేసింది.

సిహనౌక్ స్థానంలో ఉపప్రధాని ఖ్యూసంఫన్‌ను అధ్యక్షునిగా నియమించినట్లు రేడియో తెలియజేసింది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన ప్రకటనపై సమాచారశాఖ మంత్రి సంతకంవుంది.

ఏప్రిల్ నాల్గవ తేదీన సిహనౌక్ రాజీనామాను మంత్రివర్గం ఆమోదించింది. ఆయనకు మూడు నెలలకు 2 వేల డాలర్ల చొప్పున ఇవ్వటానికి మంత్రివర్గం అంగీకరించింది.

సిహనౌక్ కోరినట్లయితే విదేశాలలో పర్యటించటానికి ఆయనకు అనుమతి ఇవ్వబడుతుందని, అయితే ఆయన ఇంతవరకు నాంఫెన్‌ను వదిలి వెళ్ళలేదని రేడియో తెలిపింది.

పీపుల్స్ అసెంబ్లీలో మార్చి 20 న సిహనౌక్ చేసిన ప్రసంగాన్ని కూడా రేడియో ప్రసారం చేసింది. కాంబోడియా డెమోక్రటిక్ రిపబ్లిక్ అధ్యక్షునిగా తనను నియమించినందుకు ఆయన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియచేశారు. అయితే పదవీ ఎంపిక చేయాలని తాను భావిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

రక్షణ విషయంలో ప్రజలపై విశ్వాసం

ప్రభుత్వానికి లోక్‌సభ సభ్యుల విజ్ఞప్తి:

రక్షణ మంత్రిత్వశాఖ నివేదికపై ఇంద్రజిత్ గుప్తా విమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 5

మన దేశానికి విదేశాలనుండి వచ్చే ప్రమాదాలు, వాటినుండి తీసుకోవలసిన రక్షణ చర్యల విషయంలో ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవలసిందిగా నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రక్షణ మంత్రిత్వశాఖ గ్రాంట్ల పద్దులపై చర్చలో పాల్గొంటూ, దేశంలోని మూడు రక్షణ దళాల మధ్య సన్నిహిత సమన్వయం వుండాలని వారు కోరారు.

రక్షణ మంత్రిత్వశాఖ వార్షిక నివేదికపై కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా వ్యాఖ్యానిస్తూ, ఆ నివేదికలో కేవలం వియత్నాం యుద్ధం ముగిసిందని, హిందూ మహాసముద్రంలోని డిగోగార్షియాలో అమెరికా నౌకా స్థావరాన్ని విస్తరిస్తోందని మాత్రమే పేర్కొనడం జరిగిందని చెప్పారు.

అమెరికా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో హిందూ మహాసముద్రంలో అమెరికా స్థావరాలను నిర్మించడం తన విధానమని అమెరికా రక్షణశాఖ ప్రకటించిన అంశాన్ని రికార్డు చేసినా, ఆ అంశాన్ని భారత రక్షణశాఖ అగ్రరాజ్యాల పోటీ అని వర్ణిస్తూ ఆ సందర్భంగా మాత్రమే పేర్కొనడం జరిగిందని తెలిపారు.

పాకిస్తాన్ విరివిగా ఆయుధాలు సేకరిస్తున్న అంశం, అదేవిధంగా ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు సభ్యులకూ తెలిసినవేనని, అందుచేత దేశరక్షణకు మన ప్రభుత్వం కొద్దిపాటి నిధిని కేటాయించే విషయంలో సభ్యులకు క్షమాపణ చెప్పుకునే ధోరణిలోను రహస్యంగాను వుండవలసిన ఆవశ్యకంలేదని ఇంద్రజిత్ గుప్తా తెలియజేశారు. మనకుగల ఆర్థిక ఇబ్బందులు సభకు బాగా తెలుసునని, అందువల్లనే రక్షణకు తగినంత ఖర్చు చెయ్యలేక పోతున్నామని చెప్పారు.

శ్రీ దశరథ్ దేవ్ (మా) చర్చలో పాల్గొంటూ పౌరులందరికీ సైనిక శిక్షణయిచ్చి సైన్యాన్ని తగ్గించవలసిందిగా చెప్పారు. ఆ విధంగా దేశాన్ని పటిష్టవంతం చేసి, ఏ విదేశీ దురాక్రమణనైనా ఎదుర్కోగలమని చెప్పారు.

అన్ని సరిహద్దు దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని, డిగోగార్షియాలో అమెరికా అణు స్థావరం నిర్మాణాన్ని ప్రభుత్వం తీవ్రంగా విమర్శించాలని అన్నారు.

పాకిస్తాన్ రక్షణ వ్యయాన్ని హెచ్చించడంపట్ల శ్రీ బిక్‌నాత్ కోటా (కాంగ్రెస్) ఆందోళన వ్యక్తంచేసి, ఆ దేశనాయకులు భారతదేశంపట్ల బెదిరింపు విధానాలు అవలంబిస్తున్నారని అన్నారు. పాకిస్తాన్ అనేక అధునాతన ఆయుధాలు సమకూర్చుకున్న అంశాన్ని రక్షణ మంత్రిత్వశాఖ పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు.

వెంబనాదసరస్సులో పడవలు మునిగి 22 మంది మృతి

అలెప్పి ఏప్రిల్ 5

ఇక్కడకు సమీపంలోని వెంబనాద సరస్సులో రెండు పడవలు మునిగిపోయి అందులో ప్రయాణిస్తున్న 22 మంది వ్యవసాయ కార్మికులు మరణించారు.

ఇందులో 12 మంది పురుషులు, 10 మంది మహిళలున్నారు.

ఇంతవరకు 8 మృతదేహాలను వెలికి తీసినట్లు, యింకా వెలికితీత కార్యక్రమం కొనసాగుతున్నట్లు పోలీసులు తెలియజేశారు.

ఇందులో 5 గురు పురుషులు, 5 గురు మహిళలు ఈదుకొంటూ బయటకు వచ్చే వారిని పోలీసులు రక్షించారు.

శ్రీ జగ్‌జీవనరామ్‌కు ప్రధాని శ్రీమతి గాంధి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ 69 వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధీ నేడు తమ శుభాకాంక్షలు పంపారు.

ఆయనకు రాసిన లేఖలో శ్రీమతి గాంధీ ఇలా అన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు తమ శుభాకాంక్షలు తెలిపేందుకు క్యాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలతో సహా అధికసంఖ్యలో ఆయన నివాస గృహం వద్దకు వెళ్ళారు.

గ్రామీణ వనరుల ప్రాతిపదికపై లఘు పరిశ్రమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

"గ్రామీణ ప్రాంతాలలో వ్యయం ఉపాధి కల్పన" కల్పించాలనే దృక్పథంతో స్థానికంగా లభ్యమయ్యే వనరులతో కుటీర, లఘు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు లఘు పరిశ్రమల పరిశోధనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు.

వరంగల్‌లో మొత్తం కుటుంబ సభ్యుల ఆత్మహత్య

(విశాలాంధ్ర విలేకరి)

వరంగల్, ఏప్రిల్ 5

వరంగల్ పట్టణంలో శ్రీ రామిని జగదీశ్వరయ్య కుటుంబ సభ్యులందరితో సహా విషం తినుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

మృతిచెందినవారిలో భార్యాభర్తలతోపాటు 14 సంవత్సరాల లోపుగల ఒక కుమార్తె ఇద్దరు కొడుకులు వున్నారు.

ధనిక కుటుంబానికి చెందిన శ్రీ జగదీశ్వరయ్య, ఆయన కుటుంబసభ్యుల ఆత్మహత్య వార్త పట్టణమంతటా దావానలంలా వ్యాపించింది. వేలాదిమంది వచ్చి చూచి వెళుతున్నారు.

వారు అంతకు మునుపు రాత్రి మొదటి ఆట సినిమాకు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

రామినివారి కుటుంబం ఈ పట్టణంలో వ్యాపారవర్గాలలో పేరుగాంచిన కుటుంబం.

శ్రీ జగదీశ్వరయ్య పట్టణ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ రామిని మృత్యుంజయలింగం సోదరుడు.

ప్రస్తుతం పట్టణంలోనే ఉన్న రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ అంజయ్య, స్థానిక శాసనసభ్యుడు ఉమారెడ్డి, ప్రభృతులు ఆయన ఇంటికి హుటాహుటిని వెళ్ళారు.

పోలీసులు మృత దేహాలను పరీక్షకు పంపారు. దర్యాప్తు కొనసాగుతోంది.

సింగ్రౌలి థర్మల్ విద్యుత్ కేంద్రం పని ప్రారంభం

న్యూఢిల్లీ ఏప్రిల్ 5

దేశంలోనే మొదటిదైన సింగ్రౌలి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాథమిక నిర్మాణపు పనులు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభమవుతాయి.

జాతీయ థర్మల్ విద్యుత్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొత్తగా నియమింపబడిన శ్రీ డి. వి. కపూర్ ఈ విషయాన్ని సమాచార్ కు తెలియజేశారు.

రెండువేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఈ థర్మల్ కేంద్రానికి రు 700 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఒక్కొక్కటి రెండు వందల మెగావాట్ల శక్తిగల ఐదు యూనిట్‌లను సింగ్రౌలివద్ద ఏర్పాటు చేస్తారు. మిగతా వెయ్యి కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కోసం రెండు యూనిట్‌లను ఏర్పాటు చేస్తారు.

బొంబాయి మేయర్‌గా శివసేన అభ్యర్థి ఎన్నిక

బొంబాయి ఏప్రిల్ 5

బొంబాయి కార్పొరేషన్ మేయర్‌గా 'శివసేన అభ్యర్థి శ్రీ మనోహర్ జోషి ఎన్నికైనారు.

ఈ పదవికి జరిగిన ముఖాముఖి పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బాబూరావు సేథ్‌కి 61 ఓట్లు రాగా శివసేన అభ్యర్థి శ్రీ జోషికి 69 ఓట్లు వచ్చాయి. మూడు ఓట్లు చెల్లలేదు.

పోచంపాడు ప్రాజెక్టు ఉత్తరం కాల్వ త్రవ్వకానికి చర్యలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఏప్రిల్ 5

గోదావరి నదీజలాల ఒప్పందం ఫలితంగా పోచంపాడు ప్రాజెక్టు ఆధారంతో అదిలాబాదు జిల్లాలోని 1.64 లక్షల ఎకరాల భూమి సాగుకు అవకాశం కల్పించే ఉత్తర కెనాల్ త్రవ్వకం పనులను ప్రారంభించటానికి ప్రాజెక్టు అధికార్లు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

ఈ కాలువ ప్రారంభ నిర్మాణంలో కొన్ని సాంకేతిక సమస్యల పరిశీలనకై నిపుణులసద్దకు పంపిన నివేదిక రాగానే, వచ్చే పదిహేను రోజుల్లో తూము పనులను చేపట్టడం జరుగుతుందని ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీరు తెలియ చేశారు.

రాజధాని నుండి పత్రికా విలేకరుల బృందం ఒకటి పోచంపాడు ప్రాజెక్టు ఏరియాను సందర్శించి పనుల పరిశీలనకై గత రెండురోజులపాటు పర్యటించింది.

ఉత్తర కాలువ త్రవ్వకం కడెం రిజర్వాయరుకు నీటి సరఫరా అవకాశం కలిగేలా వుంటుందని అదిలాబాద్ జిల్లా వరకే నీటి సరఫరాకు పరిమితమయ్యే దీని నిర్మాణం గోదావరి జలాల ఒప్పందం ఫలితంగా అవకాశం ఏర్పడిందని డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ రాధాకృష్ణారావు వివరించారు.

పోచంపాడు ప్రాజెక్టు డామ్ నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న దృష్ట్యా ఉత్తర కాలువ తూముల నిర్మాణానికి చర్యలు తీసుకొంటున్నట్లు దీనితోపాటు కాలువల త్రవ్వకం అందుకు మైనర్ పనులు ప్రస్తుతం చేపట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు.

కాల్వల నిర్మాణానికయ్యే ఖర్చుల అంచనాను, పనుల వివరాల గురించి ప్రభుత్వానికి అందచేసిన నివేదిక ఆమోదం కొరకు ఎదురుచూస్తున్నట్లు శ్రీ రావు వెల్లడించారు.

అద్దంకి తాలూకాలో శిస్తులు మాఫీకి కలెక్టరు హామీ

ఒంగోలు, ఏప్రిల్ 3

ప్రకాశంజిల్లా అద్దంకి తాలూకాలో రు. 15 లక్షల మేరకు శిస్తు మరద్దు చేస్తామని జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ తనను కలుసుకొన్న కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

ఈ ప్రతినిధివర్గం గత నెల 29 వ తేదీన జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీయుతులు శ్రీ పూల సుబ్బయ్య, నాతాని వెంకటస్వామి యస్. కాశిరెడ్డి, పెన్నిక యల్లయ్య అద్దంకి తాలూకా కమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యకర్త శ్రీ బొర్రి సరికోటేశ్వరరావులు కలెక్టరును కలుసుకొని మెమోరాండం సమర్పించారు.

మెమోరాండంలో అద్దంకి తాలూకాలోని తంగేడుమల్లి మేజరు క్రింద గ్రామాలైన పాత సంతమాగులూరు, మిన్నెకల్లు, తంగేడుమల్లి, చవటాపాలెం, జంగిడివారి పాలెం గ్రామాలకు కాలవ నీరు సరఫరా కాలేదు కనుక నీటితీరువా రద్దు చేయాలని శిస్తు రెమిషన్ ఇవ్వాలని వాణిజ్య పంటలపై పన్నులను రద్దు చేయాలని తాలూకాలోని రైతులందరిపై వివిధ రకాల పెనాల్టీలను రద్దు చేయాలని కోరగా కలెక్టరు ప్రతినిధి వర్గానికి పై విధమైన హామీ యిచ్చారు. (వి. వి)

ఆంధ్రప్రదేశ్‌తోసహా 8 రాష్ట్రాల్లో విత్తనాల కార్పొరేషన్లు

లోక్‌సభలో వ్యవసాయమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

మేలురకాల రాష్ట్రాల్లో సర్టిఫైడ్ విత్తనాల ఎక్కువ వినియోగానికి తెచ్చేందుకు తగు రాష్ట్రాల్లో వాటిని అమ్మే సదుపాయాలు రైతాంగానికి మళ్ళించకుండా వుండేందుకు న్యాయమైన ధరల విధానానికి జాతీయ విత్తనాల కార్యక్రమం ఉద్దేశించబడిందని నేడు లోక్‌సభలో తెలియజేయబడింది.

ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే సమాధానం చెబుతూ ఈ కార్యక్రమం క్రింద 8 రాష్ట్రాల్లో విత్తనాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయబడతాయని, మొదటి దశలో ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, మహారాష్ట్రలను రెండో దశలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, తమిళనాడులలో ఏర్పాటు చేయబడతాయని తెల్పారు.

శ్రీ వాజ్‌పేయ్ ప్రశ్నకు సమాధానంగా జాతీయ విత్తనాల పథకం భవిష్యత్‌లో మరికొన్ని రాష్ట్రాలకు విస్తరింపజేయబడుతుందని సూచనప్రాయంగా తెలిపారు.

జాతీయ విత్తనాల ప్రాజెక్టుకు ప్రారంభ దశలో రు. 46 కోట్లు వ్యయం కాగలదని ఇందుకు ప్రపంచ బ్యాంకు సహాయం లభించగలదని తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయంలో 60 శాతం ప్రపంచ బ్యాంకు భరిస్తుందని ఆయన వివరించారు.

రాష్ట్రాల విత్తనాల కార్పొరేషన్లలో వాటాదార్లుగా వుండేవారికి అనువైన భూముల్లో సర్టిఫైడ్ విత్తనాలు ఉత్పత్తి చేయబడతాయని తెలిపారు.

విత్తనాల కార్పొరేషన్లలో ఆ ప్రాంతాల్లోని రైతులకు 35 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలకు 35 శాతం, జాతీయ విత్తనాల కార్పొరేషన్‌కు 30 శాతం వాటాలు వుంటాయని తెలిపారు.

వాటాదార్లు అయిన రైతులు ఉత్పత్తి చేసే విత్తనాలను రాష్ట్ర విత్తనాల కార్పొరేషన్ కొనుగోలుచేసి రాష్ట్రంలో అమ్మకం చేస్తుందని తెలిపారు.

అంతర్ రాష్ట్ర అమ్మకాలను జాతీయ విత్తనాల కార్పొరేషన్ నిర్వహిస్తుందని చెప్పారు.

సత్తుపల్లిలో ఫైర్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం

ఖమ్మం, ఏప్రిల్ 4

రు. 2.5 లక్షల వ్యయంతో సత్తుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ఫైర్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఫైర్ సర్వీసుల డైరక్టర్ శ్రీ పి. జగన్‌మోహన్‌రావు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

ఈ ఫైర్‌స్టేషన్‌కు సత్తుపల్లి ప్రజలు రు 20 వేలు విరాళంగా యిచ్చారు.

తరువాత రు 8.5 లక్షల వ్యయంతో ఇక్కడ నిర్మించనున్న 30 పడకలుగల ఆస్పత్రి భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

రు 45 వేల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

చిన్నతరహా రైతులకు భూ తనఖా బ్యాంకు మంజూరుచేసిన రు 4 లక్షల ఋణాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

సత్తుపల్లి తాలూకాలో 14 గ్రామాలలోని బలహీనవర్గాలకు చెందిన వారికి 660 ఇళ్ళ స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. 450 ఎకరాల భూమిపై 603 పట్టాలను కూడా ఆయన బహూకరించారు.

కీలక పరిశ్రమల్లో విదేశాల్లోని భారతీయుల పెట్టుబడికి ప్రోత్సాహక విధానం

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

దేశంలోని ప్రాధాన్యతగల రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయటానికిగాను విదేశాలలోని భారతీయులను ప్రోత్సహించే నిమిత్తం మరింత ఉదారంగా కూడిన పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పరిశ్రమలు, పౌర సరఫరాల స్టేట్ మంత్రి శ్రీ బి. పి. మౌర్య నేడు లోక్‌సభలో తెలియజేశారు.

సభకు సమర్పించిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని ఆయన తెలియజేశారు. విదేశీ పెట్టుబడులకు సంబంధించి ఎన్నో మినహాయింపులను 1976 ఆర్థిక బిల్లులో కల్పించటం జరిగిందని ఈ మినహాయింపులు నూతన పథకం క్రింద పెట్టబడే పెట్టుబడులకు కూడా వర్తిస్తాయని అన్నారు.

1971 ఫిబ్రవరిలో కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వశాఖ రూపొందించిన జాబితాలోని ఏ పరిశ్రమల్లోనైనా విదేశాలలోని భారతీయులు పెట్టుబడి పెట్టడానికి ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. పథకంలోని ప్రధాన అంశాలలో ఇది ఒకటి. జాబితాలో లోహపరిశ్రమ, బాయిలర్ల ఉత్పత్తి, స్టీలు ఉత్పత్తి కర్మాగారాలు, ద్యుతి జనరేటరు మినహా యితర ప్రైమ్ మూవర్స్, పారిశ్రామిక యంత్రాలు, యంత్ర పరికరాలు వ్యవసాయ యంత్రాలు ఎర్త్‌మూవర్స్, శాస్త్రీయ పరికరాలు, ఎరువులు రసాయనాలు, సిమెంట్ ఉత్పత్తులు తదితరాలు వున్నాయి.

మొత్తం ఉత్పత్తిలో 60 శాతాన్ని ఎగుమతి చేయగలమని హామీ యిచ్చినట్లయితే యితర ఏ పరిశ్రమలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అనుమతి యిస్తారు. లఘు పరిశ్రమల విషయంలో మొత్తం ఉత్పత్తిలో 70 శాతం ఎగుమతి చేయుటానికి హామీ యివ్వవలసి వుంటుంది.

అన్ని రంగాలలో కనిష్ట పరిమితిలేకుండా 74 శాతం వరకు ఈక్విటీ పెట్టుబడులకు అనుమతి యిస్తారు.

విదేశీ మారకద్రవ్యం పరిమితి మేరకు భారత ప్రభుత్వ అనుమతిలేకుండా యంత్రాలను విదేశాలలోని భారతీయులు దిగుమతి చేసుకోవచ్చు.

ఈ పథకం క్రింద నెలకొల్పబడిన పరిశ్రమల లాభాలను స్వేచ్ఛగా తరలించవచ్చు.

వాణిజ్య ప్రాతిపదికపై ఉత్పత్తి ప్రారంభించిన తరువాత పెట్టుబడులనుకూడా తరలించేందుకు అనుమతి ఇస్తారు. అయితే ఎగుమతి బాధ్యతలకు పరిశ్రమలు కట్టుబడి వుండాలి.

ప్రస్తుతం అమలులోవున్న దిగుమతి విధానానికి అనుగుణంగా అనుమతించబడిన మేరకు ముడి పదార్థాలను దిగుమతి చేసుకొనేందుకు ఉదారమైనసౌకర్యాలు కల్పించబడతాయి.

ప్రస్తుతంవున్న పరిశ్రమలలో ఉత్పత్తి బహుముఖం చేయుటానికి పరిశ్రమల విస్తరణకు ఉద్దేశించిన నూతన పెట్టుబడులకు మాత్రమే ఈ సౌకర్యాలు లభిస్తాయి. అయితే ప్రస్తుతం ఉన్న పరిశ్రమలలో వాటాలను కొనుగోలు చేయుటానికి ఉద్దేశించబడిన పెట్టుబడులకు వర్తించవు.

ఈ పథకంక్రింద సౌకర్యాలను వినియోగించుకో దలచినవారు రిజర్వు బ్యాంకు రూపొందించిన పద్ధతులకు కట్టుబడి వుండాలి.

సంపద పన్ను మినహాయింపు సౌకర్యం, విదేశాలలోని భారతీయులు స్వదేశానికి వచ్చిన తరువాత 7 సంవత్సరాలవరకు లభిస్తుంది.

మినహాయింపు సౌకర్యం వచ్చేసంవత్సరం ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది.

ఈ పథకంవల్ల విదేశాలలోని భారతీయులు భారతదేశంలో పెట్టుబడి పెట్టటానికి పెద్ద సంఖ్యలో ముందుకు రాగలరన్న ఆశాభావాన్ని శ్రీ మౌర్య వెల్లడించారు.

మెడికల్ ఎంట్రన్సు
ఇంజనీరింగ్ ఎంట్రన్సు } లకు
అడ్మిషన్లు 7-4-76
క్లాసులు 12-4-76 } నుండి ప్రారంభం
విజయవాడలో అన్ని కాలేజీలనుండి పేరు ప్రఖ్యాతలు పొందిన అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల సహకారముతో క్లాసులు నడుపబడునని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
బాలబాలికలకు వేర్వేరు హాస్టల్సు కలవు
శ్రీవాణీ నికేతన్
సూర్యారావుపేట, విజయవాడ-2, ఫోన్: 77873, 75229

విశాలాంధ్ర

1976 ఏప్రిల్ 6 మంగళవారం

లెబనాన్ పరిణామాలు

లెబనాన్ సమైక్యత, సమగ్రతను కోరుతున్న సిరియా తదితర స్నేహదేశాల కృషి ఫలితంగా లెబనాన్ అంతర్యుద్ధం తాత్కాలికంగా నైనా ముగిసింది ఈ నెల 2వ తేదీ నుండి 10 రోజులపాటు కాల్పుల విరమణ పాటించడానికి ప్రత్యర్థి వర్గాలైన క్రైస్తవ ముస్లిమ్ పక్షాలు అంగీకరించాయి వచ్చే శని వారం లెబనాన్ పార్లమెంటు సమావేశమై యిప్పుడున్న సులేమాన్ ఫ్రాంజీ స్థానే నూతనఅధ్యక్షుల్ని ఎన్నిక చేసేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయని తాజా వార్తలద్వారా తెలుస్తున్నది. దీనితోనైనా లెబనాన్ సమైక్యతకు ఏర్పడిన ప్రమాదం నివారించబడితే అంతకంటే హర్షించదగిన విషయం వేరే వుండదు.

లెబనాన్ పార్లమెంటులోనూ, యితర అధికార యంత్రాంగంలోనూ మొదటినుండే క్రైస్తవపక్షానిదే మెజారిటీగా వుంటూ వచ్చింది. క్రైస్తవ అభ్యర్థి అధ్యక్షుడుగానూ, ముస్లిమ్ అభ్యర్థి ప్రధానిగా కొనసాగుతూవస్తున్నారు జనాభా ప్రాతిపదికగా యీ ఏర్పాట్లు జరిగాయి. కానీ ముస్లిమ్ జనాభా ప్రస్తుతం దాదాపు 65 శాతానికి చేరుకున్నది కాబట్టి తమకు న్యాయమైన విధంగా పార్లమెంటు తదితర సంస్థలలో తమ స్థానాలు హెచ్చించాల్సిన ఆవశ్యకత వుందని ముస్లిమ్‌లు కోరారు మితవాద పార్టీలు, ఫాసిస్టు శక్తులైన ఫలాంగిస్టుల తోడ్పాటువున్న క్రైస్తవ పక్షం దీనికి అంగీకరించలేదు. ఫలితంగా ఉభయ పక్షాలమధ్య అంతర్యుద్ధం తీవ్రమై లెబనాన్ రెండుగా చీలిపోయే స్థితికి చేరుకున్నది

అలాంటి క్లిష్ట పరిస్థితులలో సిరియా, పాలస్తీనా విమోచనా సంస్థలాంటి స్నేహ శక్తులు జోక్యం చేసుకున్న ఫలితంగా జనవరి 22న ఒప్పందం కుదిరింది దేశ సమైక్యత రక్షించబడింది

కానీ ఆనాటి నుండీ లెబనాన్‌లోని మితవాద శక్తుల ప్రోద్బలం, ప్రోత్సాహంలో క్రైస్తవ పక్షానికి చెందిన కొందరు ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూవచ్చారు ఈ వర్గానికి సామ్రాజ్యవాద శక్తులు, ఇజ్రాయిల్ సైనిక పాలకులు పరోక్ష సాయం వున్నది లెబనాన్‌నుండి పారిపోయివచ్చే "కాందిశీకులకు" ఆశ్రయం యిస్తామనికూడా ఇజ్రాయిల్ ప్రకటించిందంటే లెబనాన్ ఐక్యతకు ఎసరు పెట్టిన వారి కుట్రలు ఏ స్థాయికి చేరుకున్నాయో అర్థం చేసుకోనవచ్చు.

ఈ దశలో మితవాద పార్టీలైన కటీబ్, నేషనల్ లిబరల్ పార్టీల అండదండలున్న అధ్యక్షుడు ఫ్రాంజీ రాజీనామా చేయాలని లెబనాన్‌కు చెందిన 99 మంది పార్లమెంటు సభ్యులలో 77 మంది డిమాండ్ చేశారు అంతకుముందు సైనికఅధికారి లెఫ్టినెంట్ అహమ్మద్ - అల్ - ఖతీబ్, ఫ్రాంజీ రాజీనామా చేయాలని ప్రకటించాడు నిర్ణయించిన గడువులోపల ఫ్రాంజీ రాజీనామా చేయకపోతే పోరాటం తప్పదని ప్రకటించారు ఫ్రాంజీ రాజీనామా చేయని కారణంగా ఉభయ వర్గాల మధ్య పోరాటం ప్రారంభం అయింది ఈలోగా మార్చి 11న రాజధాని బీరుట్ గారిజన్ కమాండర్ జనరల్ అల్ అహ్‌దాబ్ అధికారాన్ని స్వాధీనం చేసుకున్నాడు ఆయన చర్యలను పలువురు బలపరిచారుకూడా.

అయినా లెబనాన్‌లో ప్రత్యర్థివర్గాలమధ్య తీవ్రపోరాటం జరిగింది ముస్లిం పక్షానిదే పైచేయిఅయింది. అధ్యక్షుడుఫ్రాంజీ అధ్యక్షభవనం వదలివేసి క్రైస్తవులు బలంగావున్న ప్రాంతాలకు తరలిపోవలసి వచ్చింది ఇంతవరకు ఈ అంతర్యుద్ధంలో మొత్తం 13 వేలమంది హతులయ్యారు 40 వేలమంది గాయపడ్డారు మొత్తం 8 వేల కోట్లరూపాయల ఆస్తినష్టం జరిగింది ఫ్రాంజీ మొండితనం కారణంగా మధ్యఆసియా పారిస్‌గా పేరుపొందిన లెబనాన్ బుగ్గిపాలైంది.

ఒక ప్రక్క లెబనాన్ అంతర్యుద్ధంలోపడి కొట్టుకుంటుంటే సిరియాలాంటి పొరుగుదేశాలు శాంతి సాధన ప్రయత్నాలు కొనసాగుతుంటే పిలవనిపేరంటానికివస్తున్న అమెరికామాత్రం "సిరియా, లెబనాన్ వ్యవహారాల్లో జోక్యం చేసుకొంటున్నదనీ మేము సహించబోమని సిగ్గుఎగ్గులేకుండా బజారునపడి బెదిరింపులకు పూనుకొంటున్నది వారి అంతరంగంలోని అసలుబాధ ఎవరికి తెలియనిది కాదు వారి లక్ష్యమొక్కటే ఇజ్రాయిల్ దురాక్రమణ ఫలితంగా లెబనాన్‌లో కాలం గడుపుతున్న పాలస్తీనా ప్రజలకు నిలువనీడలేకుండా చేయడం. లెబనాన్‌ను రెండుగాచీల్చి ఒకపీలికలో మితవాదుల ఫెలాంగిస్టుల అండదండలున్న మితవాద ప్రభుత్వాన్ని ప్రతిష్టించడం, అరబ్ ప్రజల ప్రక్కలో బల్లెంగా లెబనాన్ తయారుచేయడం

ఈ కుట్రలను ప్రతిఘటించడానికి అరబ్ ప్రజలు సంఘటితపడాల్సిన అవసరంవున్నది లెబనాన్ సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని సంరక్షించుకొన్ననాడే యీ ప్రతిఘటన సాధ్యమాతుంది అందుకుఅరబ్ ప్రజలు అప్రమత్తతతోవుండటంఅవసరం.

లెబనాన్ ప్రోగ్రెసివ్ సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, వామపక్ష శక్తుల నాయకుడు కమల్ జంబులాత్ చెప్పినట్లుగా ఫ్రాంజీ రాజీనామాచేసి, రక్తపాతాన్ని నివారించడం, తద్వారా లెబనాన్ ప్రజలు ఆశించినప్రజాస్వామ్య సంస్కరణలను అమలుపరచడం అవసరం, అందుకు లెబనాన్‌లోని అన్ని పక్షాలు కృషి చేయడం ప్రస్తుతం అమలులోవున్న కాల్పుల విరమణ ఒప్పందం ఆసరాగా తీసుకొని లెబనాన్ సమగ్రతను, సమైక్యతను కాపాడడం పైనే వారి సంక్షేమం ఆధారపడివుంది.

రవాణా సౌకర్యాల సమన్వయానికి సమగ్ర ప్రణాళిక

లోక్‌సభలో శ్రీమతిపార్వతీ కృష్ణన్‌డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

రైలు, రోడ్డు, జలమార్గాల రవాణాను సమన్వయం చేయటానికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్ నేడు లోక్‌సభలో ప్రభుత్వాన్ని కోరారు.

నౌకా రవాణామంత్రిత్వశాఖ పద్దులపై తిరిగి నేడు ప్రారంభమైన చర్చలో శ్రీమతి కృష్ణన్ మాట్లాడుతూ "మన ఆర్థిక వ్యవస్థకు రవాణా ఎంతో ప్రధానమైనదని" చెప్పారు అందుచేత రవాణాసమన్వయం చేయటం అవసరమని చెప్పారు

కలకత్తా రేవును అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఫరక్కానుండిహుగ్లీ నదిలోని నీరు ప్రవహించడం ప్రారంభించిన తరువాత రేవు పరిస్థితి మెరుగుపడిందని,అయితే ఇంకా ఎంతో చేయవలసి వుందని అన్నారు, కలకత్తా, హల్దియా పరిపాలనా యంత్రాంగాలను విడగొట్టే ప్రయత్నాలను శ్రీమతి కృష్ణన్ వ్యతిరేకించారు

కొచ్చిన్‌లో టాంకర్ బర్తు ఏర్పాటు ప్రతిపాదనను వదలి వేయరాదని అన్నారు, రేవు దీర్ఘకాలిక అవసరాల దృష్ట్యా ఇది ఎంతో అవసరమని పేర్కొన్నారు

కాంగ్రెస్ సభ్యులు శ్రీ విశ్వనారాయణ శాస్త్రి మాట్లాడుతూ జలమార్గాల రవాణాను అభివృద్ధి చేయటానికి సరైన చర్యలు తీసుకోవాలని కోరారు, బంగ్లాదేశ్ మీదుగా అస్సాం కలకత్తాల మధ్య జలమార్గ రవాణాను అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరారు,

జలమార్గ రవాణారంగాల నిర్లక్ష్యం చేయబడిందని, ప్రభుత్వం భగవతి కమిటీ నివేదికను అమలు చేయడంగాని జాతీయ జలమార్గ విధానాన్ని ప్రకటించడంగాని జరగలేదని కాంగ్రెసు సభ్యులు శ్రీ చంద్రికా ప్రసాద్ అన్నారు

ట్యుటికోరన్ - ఓడరేవు ప్రాజెక్టును ఏమీ ఆలశ్యం చేయకుండా పూర్తిచేయాలని, రేవు కీలకస్థానంలో వుండటంచేత నౌకా స్థావరంగా మార్చాలని డి, యం కె సభ్యులు శ్రీ యం యస్ శివస్వామి కోరారు.

వెనుకబడిన ప్రాంతాల్లో రోడ్లను అభివృద్ధి పరచక పోవడంపట్ల కాంగ్రెస్ సభ్యులు శ్రీ బి, వి నాయక్ విచారం ప్రకటించారు.

గత కొద్ది సంవత్సరాల్లో జలమార్గాల రవాణా బోర్డు ఒకే ఒకసారి సమావేశం అవడంపట్ల కాంగ్రెస్ సభ్యులు శ్రీ వాయలార్ రవి విచారం వ్యక్తం చేశారు,

శ్రీ బి ఆర్, శుక్లా బహరాయిచ్ జిల్లాలో ఘాగ్రనదిపై వంతెన నిర్మాణాన్ని చేపట్టాలి, శ్రీ రాంగోపాల్ రెడ్డి భారత దేశం ఎగుమతి దిగుమతుల రవాణాలో స్వయం సమృద్ధిని సాధించాలి.

మంత్రి సమాధానం

జలమార్గాల అంతర్‌రాష్ట్ర రవాణాకు సంబంధించిన ఒప్పందంలోని [illegible] ఆక్ట్రాయ్ పన్నును రద్దుచేసే విషయాన్ని అయిదుగురు ముఖ్యమంత్రులు గల కమిటి పరిశీలిస్తున్నదని చర్చకు సమాధానమిస్తూ నౌకా రవాణాశాఖమంత్రి శ్రీ ఢిల్లాన్ తెలియజేశారు.

ఆక్ట్రాయ్ పన్ను పద్ధతి కాలం చెల్లినటువంటిదని, యిటువంటి [illegible] ముక్కలు కావాలని చెప్పారు.

ప్రతి రాష్ట్రంలోవున్న ప్రత్యేక సంఖ్యను బట్టి శాస్త్రీయ పద్ధతిలో జాతీయ పర్మిట్లను కేటాయించటం జరిగిందని చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం రోడ్ల పొడవు 200 శాతానికిపైగా పెరిగిందని చెప్పారు డ్రైవర్లు మత్తు పానీయాలను త్రాగటాన్ని నిషేధిస్తూ బిల్లును ప్రతిపాదించనున్నట్లు తెలిపారు.

స్కూటర్లు, మోటారు సైకిళ్ళు నడిపే వారు నిర్బంధంగా ఉక్కు టోపీని ధరించటాన్ని నిర్బంధం చేయాలని భావిస్తున్నామని అన్నారు.

ఇతరులైన రోడ్లు డ్రైవర్లు త్రాగడం తదితరాలు ప్రమాదాలకు కారణాలని చెప్పారు రోడ్ల ప్రక్కనగల అనేక దుకాణాలు మత్తుమందు కలిపిన టీలను అమ్ముతున్నాయి, వాటిని డ్రైవర్లు తాగుతున్నారని అన్నారు ఈ టీని '100 మైళ్ళు', "150 మైళ్ళు" అని పిలుస్తారని చెప్పారు.

కలకత్తా రేవు ప్రతిష్ట పడిపోకుండా చూడగలమని హామీ యిచ్చారు. వాస్తవానికి ఈ రేవు పనిచేస్తున్న తీరు ఇటీవల మెరుగైందని చెప్పారు.

పంచదార ఫ్యాక్టరీల ఆధునికీకరణకు ప్రభుత్వ పథకం

శ్రీ షానవాజ్‌ఖాన్ వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 5

పురాతనమైన పరికరాలు వాడుకలో లేని మిషనరీ, ఆర్థికంగా నష్టంతో నడిచే పంచదార ఫ్యాక్టరీలనుపునర్వ్యవస్థీకరించి, ఆధునాతన పరిచేందుకు కేంద్రప్రభుత్వం ఒకపథకాన్ని రూపొందిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ సేట్ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నేడు లోక్ సభలో తెలియజేశారు

శ్రీ డి దేశాయ్ వ్యక్తిప్రశ్నలకు జవాబిస్తూ సక్రమంగా పనిచేయని పంచదార మిల్లులను స్వాధీనం చేసుకొనే విషయంలో విముఖత చూపడం లేదని అయితే సరిగా పనిచేయని ఫ్యాక్టరీలలోని యంత్ర పరికరాలను ఆధునాతనపరిచి మరొకఅవకాశం కల్పించాలని ప్రభుత్వం తలపెట్టినట్లు ఆయన అన్నారు.

పంచదార ఫ్యాక్టరీల పరిశీలన కమిటీ చేసిన సిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయన్నారు

మరో ప్రశ్నకు సమాధానంగా ఫ్యాక్టరీలను ఆధునాతన పరిచే కార్యక్రమం త్వరలో ప్రారంభం మవుతుందన్నారు

వచ్చేవారం భారత్, బ్రిటన చర్చలు

వాణిజ్య విస్తరణపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

భారత బ్రిటన్‌లమధ్య వాణిజ్య ఆర్థిక సహకార విస్తరణపై వచ్చేవారం లండనులో జరుగనున్న భారత బ్రిటన్ సంయుక్త కమిషన్ ఉపసంఘాల సమావేశం విస్తరంగా చర్చించనున్నది సంయుక్త కమిషన్‌ను ఇటీవలనే ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విదితమే

జూన్‌లో లండన్‌లో జరుగనున్న మంత్రిత్వ స్థాయి సంయుక్త కమిషన్ సమావేశం పరిశీలించటానికి ప్రతిపాదనలను ఉపసంఘాలు రూపొందిస్తాయి.

చెరకు టన్ను ధర రు. 150 లుగా నిర్ణయించాలి

విజయవాడ, ఏప్రిల్ 5

1975-76 సీజనుకు టన్ను చెరకు ధర రు 150 చొప్పున నిర్ణయించాలని, తాత్కాలికంగా ఉన్న 1 కి రు 125 తక్షణమే చెల్లించాలని ఫ్యాక్టరీ యాజమానులను కోరుతూ మార్చి 4వ తేదీన జరిగిన కె.సి.పి లిమిటెడ్ ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ చెరకు ఉత్పత్తిదార్ల మహాసభ తీర్మానించింది

15 రోజులలో రు 125 తాత్కాలికంగా చెల్లించడానికి ఫ్యాక్టరీ యాజమానులు అంగీకరించని ఎడల రైతులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగవలసివస్తుందని ఆ సమావేశం తెలిపింది

సమావేశాన్ని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ ఎం భావనారాయణ ప్రారంభించారు ఆయన మాటాడుతూ చెరకు రైతులకు తీవ్ర నష్టం వచ్చినందున రాష్ట్రంలో 25 శాతం ఉత్పత్తి పడిపోయిందన్నారు

సమావేశానికి శ్రీ ఎం పద్మనాభరావు అధ్యక్షత వహించారు

కె సి పి లిమిటెడ్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపేందుకు 15 మందితో కూడిన ప్రతినిధివర్గాన్ని ఎన్నుకున్నారు. ఏప్రిల్ 6వ తేదీన ప్రతినిధివర్గం యాజమాన్యాన్ని చేరుకుంటుంది,

సమావేశంలో శ్రీ జి సత్యనారాయణ, శ్రీ డి వెంకటేశ్వరరావు, శ్రీ వై వి కృష్ణయ్య, శ్రీ కె ఆర్ బి కోటేశ్వరరావు తదితరులుప్రసంగించారు.

ప్రభుత్వరంగ పెట్టుబడులు 16 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ప్రణాళికా యుగం ప్రారంభమైనపుడు 1950-51లో రు 29 కోట్లున్న కేంద్ర ప్రభుత్వరంగ పరిశ్రమల పెట్టుబడి 1975 మార్చి 1 నాటికి రు 7261 కోట్లకు పెరిగింది

5వ ప్రణాళిక మొదటి సంవత్సరం (1974-75)లో ప్రభుత్వరంగ పెట్టుబడి ఎన్నడూలేనంతగా రు 1024 కు పెరిగింది [illegible] 1973-74లో రు 6237 కోట్లు, రు, 7261 కోట్ల మొత్తం పెట్టుబడిని చూస్తే ఇది 16 శాతం పెరుగుదల అవుతుంది

4వ ప్రణాళికా కాలంలో (1969-74) ప్రభుత్వరంగ పెట్టుబడికి రు 3385 కోట్లు అదనంగా చేరింది.

రు, 7261 కోట్ల మొత్తం పెట్టుబడిలో రు. 1839 కోట్ల ఈక్విటీ పెట్టుబడులు, రు 64.7 కోట్ల దీర్ఘకాలిక రుణాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వసంస్థల్లో రాష్ట్రాల పెట్టుబడులు రు 9 కోట్లు దగా ప్రైవేట్ వ్యక్తుల పెట్టుబడులు రు 262 కోట్లు (భారతీయులవి) రు. 453 కోట్లు (విదేశీయులవి) ఉన్నాయి.

ఓవర్ డ్రాఫ్టులు (రు 1028 కోట్లు) వాయిదాపడిన రుణాలు కలుపుకుంటే 1975 మార్చి మాసాంతానికి తీసుకున్న మొత్తం నిధులు రు, 8415 కోట్లున్నాయి

రు 1046 కోట్ల పెట్టుబడితో బొకారో ఉక్కు కర్మాగారం దేశంలోకల్లా పెద్దది. తర్వాత హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ (రు 1026 కోట్లు) ద్వితీయ స్థానం ఆక్రమిస్తుంది భిలాయ్ రూర్కేలా, దుర్గాపూర్ సమీకృత ఉక్కు కర్మాగారాలను ఇది నిర్వహిస్తుంది.

శ్రీహరికోట ఉపగ్రహ ప్రయోగ కేంద్రం అభివృద్ధి

శ్రీహరికోట ఏప్రిల్ 5

శ్రీహరికోట ఉపగ్రహ ప్రయోగ కేంద్ర సముదాయానికి అవసరమైన ముఖ్యమైన పనులు [illegible] ట్రాన్స్‌పోర్టు, అసెంబ్లింగ్, క్రేన్లలాంటివి సేకరణ పూర్తికావచ్చాయి

ఈ సముదాయం 1977 మార్చి నాటికి పూర్తి కావాల్సివుంది

దేశంలో రూపొందించబడిన రాకెట్ల ప్రయోగ పరీక్షలకు, శాస్త్రీయ సమాచార ఉపగ్రహ ప్రయోగాలకు అవసరమైన సౌకర్యాలు సముదాయంలో కల్పించబడ్డాయి

ఉపగ్రహ ప్రయోగ సముదాయం, సింక్రోనస్ ఉపగ్రహ ప్రయోగ సముదాయం రెండూ ఇంకా పూర్తి కావాల్సివుంది.

ఇందులో ఉపగ్రహ ప్రయోగ సముదాయం 1977 మార్చిలో పూర్తి అవుతుంది. భారతదేశంలో మొదటి సారిగా రూపొందించిన ఎస్ ఎల్ వి 3 ఉపగ్రహం 1977లో ప్రయోగించడానికి వీలవుతుంది.

ఉపగ్రహ ప్రయోగ సముదాయం పూర్తి అయిన పిమ్మట సింక్రోనస్ ఉపగ్రహ ప్రయోగ సముదాయం పని చేపట్టబడుతుంది

సౌండింగ్ రాకెట్ సముదాయం ఇంతకు ముందు నుండే ఉపయోగించబడుతున్నది

ఆధునాతన సముదాయాలు గల ఎలక్ట్రానిక్ గ్రౌండ్ సిస్టంతో ఇంత క్రితం అన్ని ఉత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. (ఎ పి.ఎ)

క్రిమి సంహారక మందుల సక్రమ వినియోగంపై రైతులకు శిక్షణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

క్రిమి సంహారక మందులను సక్రమంగా వినియోగించే విషయంలో రైతులకు తెలియజేసేందుకు భారత్ క్రిమి సంహారక సంఘం ముమ్మర కార్యక్రమాన్ని ప్రారంభించింది.

క్రిమి సంహారక మందులను వినియోగించే విధానంపై రైతులకు తెలియజేసేందుకు రైతుల శిక్షణా సంస్థలను ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభిస్తారు.

క్రిమిసంహారక మందులను సక్రమంగా వినియోగించుకొనేందుకు చర్యలు తీసుకోవటానికి వీలుగా దేశంలో 40 వేల మందుల అమ్మకం కేంద్రాలలో 1500 మంది సాంకేతిక నిపుణులను ఈ పరిశ్రమ నియమించింది.

దేశంలో ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ సంబంధమైన అవరోధాలు క్రిమి సంహారక మందుల కొరతవల్ల ఏర్పడటం లేదని దీనికి కారణం అభివృద్ధి చెందిన దేశాలతో అభివృద్ధి చెందుతున్న దేశాలను పోల్చుతుంటే అతి తక్కువ వినియోగిస్తున్నారని భారత క్రిమి సంహారక మందుల అసోసియేషన్ తెలియజేసింది

క్రిమిసంహారక మందుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ యస్. ఆర్. బారువా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో హెక్టారుకు 300 గ్రాముల క్రిమిసంహారక మందులనే వాడుతున్నామని తెలుపుతూ, అదే అభివృద్ధికర దేశాలైన అమెరికా, పశ్చిమ జర్మనీలలో హెక్టారుకు 3 వేల గ్రాములు, జపాన్‌లో 11,800 గ్రాముల క్రిమిసంహారక మందులు వాడుతున్నారన్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాలైన మెక్సికోలో హెక్టారుకు 750 గ్రాములు అర్జెంటైనాలో హెక్టారుకు 960 గ్రాముల క్రిమి సంహారకమందులను వినియోగిస్తున్నారు.

మందులు, క్రిమిసంహారకమందులు హానికరమైనవని ఆయన పేర్కొంటూ హాని కలిగించని క్రిమిసంహారకమందులను ఉత్పత్తి చేయటానికి పరిశ్రమ ప్రయత్నిస్తోందని శ్రీ బారువా తెలిపారు.

పాఠశాలల అడ్‌హాక్‌గ్రాంట్లకై నిధుల కేటాయింపుకు విజ్ఞప్తి

రాష్ట్ర విద్యామంత్రితో ఉపాధ్యాయ నాయకుల చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 5

ఉపాధ్యాయ నాయకులు శ్రీ వి విజయరామరాజు శ్రీ సి కృష్ణమూర్తి, శ్రీ ఎస్. ఎ సలామఖాన్, శ్రీ జయరాజ్‌దార్, ఉప్పులేటి ప్రసాదరావు, కె సి రూబెన్‌లు హైదరాబాదులో విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టరు, జాయింటు డైరెక్టరు,డిప్యూటీ డైరెక్టరు కలుసుకొని వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. ఉపాధ్యాయులలో మరికొన్ని తరగతులకు సెలక్షను గ్రేడు ఇచ్చినందుకు ఎయిడెడ్ సెకండరీ స్కూలు టీచర్లకు అన్నిబకాయిలు చెల్లించుటకు గ్రాంటు రిలీజు చేసినందుకు, ఉపాధ్యాయ నాయకులు హర్షాన్ని ప్రకటించారు.

రాష్ట్రములోగల అన్ని ఎయిడెడ్ పాఠశాలలకు మార్చి 31 వ తేదీ లోగా బిల్లులు మార్చుకొనుటకు అవకాశం ముందుగాన మంజూరైన గ్రాంట్లు మురిగిపోకుండా వుండుటకు వీలుగా డైరెక్టరు ఆఫీసునుండి సత్వరంగా డ్రాఫ్టులుపంపే పద్ధతిని పరిశీలించవలసినదని ఉపాధ్యాయ నాయకులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రములో గల అనేక పాఠశాలలకు అనేక పోస్టులకు అడ్‌హాక్ గ్రాంటు ఇచ్చుటకు వీలుగా మరికొంత ద్రవ్యమును కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1972 సం॥ నుండి 1975 వరకు రాష్ట్రములో గల ఎయిడెడ్ ఎలిమెంటరీ, సెకండరీ పాఠశాలలకు రావలసిన బకాయిలకు అవసరమైన నిధులను ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఇన్ సర్వీస్ బి. ఇ డి. క్వాలిఫైడ్ టీచర్లకు న్యాయం కల్పించుటకు వీలుగా సెకండరీ గ్రేడ్ పోస్టులను, బి.ఇ.డి పోస్టులుగా అప్‌గ్రేడ్ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

జిల్లా విద్యాశాఖాధికార్లు సిఫారసు చేసిన మేరకు ఆయా జిల్లాలకు అవసరమైన బి ఇ డి సెకండరీ గ్రేడ్, భాషా పండితుల, పి యి టి అదర్ క్రాఫ్టు పోస్టులను వెంటనే మంజూరు చెయ్యాలని కూడా ఈ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాధికారులు యీ అంశాలను సావధానముగా విని సముచితమైన నిర్ణయాలు తీసుకోగలమని చెప్పారు.

థాయ్ ఎన్నికల్లో ప్రధాని ఓటమి

బాంకాక్, ఏప్రిల్ 5

థాయిలాండ్ ఎన్నికలలో ప్రధాని కుక్రిట్ ప్రమోజ్ ఓడిపోయారు. సంవత్సర కాలంగా ఆయన ప్రధానిగా వున్నారు. ఎన్నికలలో ఓడిపోవడంతో ఆయన నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాన్ని కోల్పోయారు.

బాంకాక్ దుసిట్ నియోజకవర్గం నుండి ఆయన పోటీ చేశారు. ఎన్నికలలో ప్రధాని ఓడిపోయారని ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

ఇప్పటివరకు ప్రకటించిన 84 స్థానాలలో డెమొక్రాటిక్ పార్టీకి 34 స్థానాలు వచ్చాయి, ప్రధాని సోదరుడు ఈ పార్టీకి నాయకుడు.

గ్రామీణ గృహ నిర్మాణ కార్పొరేషన్ ఏర్పాటుకై పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

గ్రామీణ గృహనిర్మాణ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని నేడు లోక్‌సభలో శ్రీ పి ఆర్. దాసమున్షి ప్రశ్నకు సమాధానంగా గృహనిర్మాణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ తెలియజేశారు.

కేసరి పప్పులను రూపొందించటంలో శాస్త్రజ్ఞుల విజయం

కేసరి పప్పు అనే కొత్తరకాన్ని రూపొందించటంలో శాస్త్రజ్ఞులు కృతకృత్యులైనారని నేడు లోక్ సభలో తెలియజేశారు

వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ పి. షిండే, శ్రీ ఆర్. ఎన్ పాండే ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ కొత్తరకం పప్పుల వల్ల మానవులకు ఏవిధమైన హాని కలుగదని తెలియజేశారు అయితే ఈ పప్పులను వాణిజ్య సంబంధమైన ఉత్పత్తులుగా ప్రారంభించలేదన్నారు

డాక్టరుతో సహా ఇద్దరి అరెస్టు

బెంగుళూరు, ఏప్రిల్ 5

మత్తు మందుల అమ్మకంతో సంబంధమున్న ఒక డాక్టరుతో సహా ఇద్దరిని మొన్న ఇక్కడ అరెస్టు చేశారు.

పట్టణంలో కలాసిపాళెం బస్‌స్టాండు వద్ద గల ఒక ఆస్పత్రిపై దాడి జరిపి 450 మార్ఫియా, పెంట్రిడిన్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు.

డాక్టరు వద్ద తను వైద్య వృత్తి చేసుకొనేందుకు ఎలాంటి అధికార పత్రం లేదని పోలీసు వర్గాలు తెలిపాయి

బెంగుళూరు, ఏప్రిల్ 5

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు,ముఠా తగాదాలకు పాల్పడినవనే నెపంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ నుండి 17 మంది సభ్యులను బెంగుళూరు సిటీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. వి. వెంకటేశ్ సస్పెండ్ చేశారు.

మహాపురుషుల చరిత్ర నిరాశగా చిత్రిస్తే యువత బవితకు నిరాశే!

వీరేశలింగం సంస్మరణ సభలో శ్రీ ఏటుకూరి బలరామమూర్తి ప్రసంగం

రాజమండ్రి ఏప్రిల్ 4

మహాపురుషుల గత చరిత్రలను నిరాశాజనకంగా చిత్రిస్తే, నేటి యువతకి భవిష్యత్తు కూడా నిరాశగానే వుంటుందని అలా చిత్రించే వారు యిది గమనించాలని యిక్కడ వీరేశలింగం పురమందిర ధర్మకర్తృత్వ సమితి అధ్వర్యాన వీరేశలింగం పురమందిరంలో జరిగిన శ్రీ పంతులుగారి స్మారకోపన్యాస సభలో ప్రముఖ పత్రికా రచయిత, సాహితీ విమర్శకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తి అన్నారు.

శ్రీ ఆదాన్య దామెర్ల వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా సమితి కార్యదర్శి శ్రీ యాదగిరి రామారావు స్వాగతం చెప్పారు

శ్రీ పోతుల వీరభద్రరావు సభను ప్రారంభించారు, అధ్యక్షులుశ్రీ వెంకటరావు తాము చిన్ననాట శ్రీ వీరేశలింగం పంతులు, శ్రీ కచుమర్తి సీతారామచంద్రరావు గార్లను చూచిననాటి స్మృతులను వివరించి పంతులు గారి టౌనుహాలులో జూదం ఆడడం బాధకరంగా వుందన్నారు

ఈ సభ పంతులుగారి సహచరులు స్వర్గీయ కంచుమర్తి సీతారామచంద్రరావుగారి స్మారకోత్సవ సందర్భంగా జరిగింది

ప్రముఖ లాయరు శ్రీ ప్రసాదరావు నరసింహమూర్తి, శ్రీ బలరామమూర్తిని పరిచయం చేశారు

శ్రీ బలరామమూర్తికి శాలువనిచ్చి ఈ సందర్భంగా సత్కరించారు

శ్రీ బలరామమూర్తి ప్రసంగిస్తూ మనం నిరాశా నిస్పృహలలో ఉన్నప్పుడు పంతులుగారిలాంటి వారి చరిత్ర చదవడం ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంది బాల్య వివాహాల నెదిరించడం విధవ వివాహాలను జరిపించడం, నైతిక ప్రవర్తన పట్ల నిష్టాగరిష్టత, అంటుగొండి నిర్మూలనకు తీవ్ర కృషి, పెద్ద ప్రణాళికలు ప్రచార సాధనాలు లేనినాడు ఆనాటి సమాజ వికృత పరిస్థితుల నెదుర్కొంటూ ఒక్కొక్క మెట్టుగా మహోద్యమాన్ని నిర్మించి చిరస్మరణీయులైనారన్నారు.

రాజారామమోహనరాయ్ తరువాత వీరేశలింగం పంతులుగారొక్కరే అంతిమ క్షణం వరకూ సడలకుండా తన ఉద్యమానికి అంకితమైనారన్నారు వీరి సంస్కరణ ఉద్యమంలో పాత మిత్రులు పోయి, కొత్త మిత్రులు చేరేవారు ఎవరు వున్నా లేకపోయినా కఠోర దీక్షతో తన ఉద్యమాన్ని సాగించారు అన్నారు

ఆనాటి సమస్యలు ఈనాడు కొన్ని లేకపోయినా ఈనాడు సమాజంలో పేరుకు పోయిన అంటుగొండితనం, వరకట్న పిశాచం కుల మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా వీరేశలింగంగారి దీక్షతో పోరాటం సాగిస్తే విజయం సాధించగలం అన్నారు

వారి ఉద్యమానికి వారిభార్య రాజ్యలక్ష్మీ దేవి కుల భేదాలను సైతం పాటించకుండా మూర్తీభవించిన స్త్రీగా పంతులుగారిసంస్కరణా మహాసౌధానికి పునాది అన్నది మరచిపోరాదు అన్నారు.

వారి సంస్కరణ ఉద్యమం, సాహిత్య రంగం అవినాభావ సంబంధంతో పెనవేసుకు పోయాయి అన్నారు.

గ్రంథాలన్నీ ఒక ఎత్తు వీరి కవులచరిత్ర ఒక ఎత్తు వీరికి ప్రాచీన సాహిత్యంపట్ల విమర్శనాత్మక గౌరవం వుంది. హేతువాద దృష్టితో పునర్నిర్మాణం చేయాలన్నదేవారి కృషి వారి కవుల చరిత్రలో కాల, మత, కుల ప్రాంతీయ దురభిమానాలకు తావివ్వలేదు ఈ కవుల చరిత్రని హేతువాదిగా సమూలం వారు తిరిగి ఎంత శ్రమకోర్చియైనా ముద్రించాలని మనవి చేస్తున్నాను అన్నారు.

మహాపురుషుల జీవితాలలోని నలుసుల లాంటి విషయాలను గోరంతలు కొండంతలు చేసి విమర్శించే పద్ధతి విరమించి, మహాపురుషుల గత చరిత్రలను నిరాశాజనకంగా చిత్రిస్తే నేటియువతకి భవిష్యత్తు కూడా నిరాశగానే వుంటుందని చెప్పి" వీరేశలింగంగారికి భవిష్యత్తుమీద విశ్వాసం నరనరానా కనిపిస్తుంది అన్నారు

శ్రీ వీరేశలింగంగారిపేర రాజమండ్రిలో ఒక సమగ్రమైన మ్యూజియంను ఏర్పాటు చేసి పంతులుగారి గృహాలను ప్రభుత్వం భద్రపరచాలని అన్నారు (ఎ. వి)

కైకలూరులో దళిత వర్గాల సంక్షేమానికి రుణ సహాయం

కైకలూరు, ఏప్రిల్ 5

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్ సంతానం స్థానిక దళితవర్గాల సంక్షేమ కార్యక్రమం క్రింద స్టేట్ బ్యాంకు, కృష్ణాజిల్లా [illegible] జాతుల సేవా సహకార సంఘం మంజూరు చేసిన రు. 56784 రుణ సహాయాన్ని, 16 బాతులు, 24 సైకిల్‌రిక్షాలు, 13 మేకలు, 2 కుట్టుమిషనులు, 5 గురికి వడ్రంగి సామానులు కొనుక్కోవటానికి స్థానిక స్టేట్ బ్యాంకువద్ద చెక్కులు యిచ్చారు

ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు అధికారులు శ్రీయుతులు డి వి నారాయణ, ఎస్. రాజగోపాల్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, డి ఆర్, ఓ శ్రీ ఎం. సి. మహాపాత్రో, గుడివాడ ఆర్ డి ఓ శ్రీ వి వి ఎస్ శంకరనారాయణ, జిల్లా సహకార శాఖాధికారి శ్రీ పి వి రాయుడు, సమితి మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. నరసింహరాజు కలెక్టరు వెంట వున్నారు. కైకలూరు బి డి ఓ శ్రీ ఎం. వి అప్పారావు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు

కొల్లేరు అభివృద్ధి సదస్సు

కైకలూరు తాలూకా ఆఫీసులో జరిగిన కొల్లేరు అభివృద్ధి సదస్సులో చేపలచెరువుల ప్రత్యేకం పనుల అభివృద్ధిని సమీక్షిస్తూ యిప్పుడు జరుగుతున్న చెరువుల త్రవ్వకానికి రు 6 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు జిల్లాకలెక్టరు చెప్పారు మోటూరు కాలువ 14వ మైలువద్ద కల్వర్టు నిర్మాణానికి నిర్ణయించినట్లు తెలిపారు

భుజబలపట్నంలోని నరసింహరాజు హరిజన కాలనీకి మంచినీటి చెరువు అభివృద్ధికి రు. 9 వేలు, జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులకు మంచినీటి కోసరకు రు 2 వేలు మంజూరుకు ప్రతిపాదనలు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.

కలపలోని తడినిపోగొట్టే కొత్తరకం యంత్రం

రాజమండ్రి, ఏప్రిల్ 3

కలపలోని తడిని సూర్యరశ్మి ద్వారా పోగొట్టే సోలార్ సీజనింగ్ యంత్రానికి ఇటీవల స్థానిక ప్రభుత్వ సామిల్లు ఆవరణలో రాష్ట్ర అటవీ, గ్రామీణ అభ్యుదయ శాఖ కార్యదర్శి శ్రీ బి పి. గంగోపాధ్యాయ ప్రారంభోత్సవం చేశారు.

ఈ యంత్రాన్ని డెహ్రాడూన్ అటవీ పరిశోధకశాఖవారు నిర్మించారు, దీని ఖరీదు సుమారు రు. 15 వేలు

భారతదేశంలో ఇది మూడవ యంత్రం ఇది సామాన్య కలప వర్తకులకు కూడా అందుబాటులో ఉంటుంది.

జిల్లా ఫారెస్టు ఆఫీసరు ఈ యంత్రం పనిచేసే వివరాలు తెలిపారు.

కొండేటి రామచంద్రరావుకు సన్మానం

స్టాంపుడ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇ సి ఫీజులు కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులకు సంబంధించినవాటిని రద్దు చేయించడంలో విశేష కృషి చేసిన శ్రీ కొండేటి రామచంద్రరావును గత నెల 28న ఇక్కడ ఘనంగా సన్మానించారు సన్మానసభకు శ్రీ మల్ల స్వామినాయుడు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు చిట్టూరి ప్రభాకర చౌదరి, వార్ని కేదారేశ్వరుడు, యాళ్ల సూర్యారావు, అడుర్తి రామారావు, పొన్నాడ వెంకటపతిరావు తొక్కా రామాంజనేయులు ప్రభృతులు ప్రసంగిస్తూ శ్రీ రామచంద్రరావు చేసిన కృషిని ప్రశంసించారు.

జైలు శిక్ష

కోరుకొండ-రాఘవనగరం గ్రామాల మధ్య గోనెకోటి ఆనందరావు అల్యూమినియం వైర్లు, వస్తువులు దొంగిలించాడన్న అభియోగాన్ని విచారించి రాజమండ్రి రెండవ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ మూడు నెలల జైలుశిక్ష విధించారు

గుంటూరు ఎ. సి. రాత్రి కళాశాల విద్యార్థుల ఇక్కట్లు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 4

గుంటూరు ఎ సి. రాత్రి కళాశాలలో సుమారు 290 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో అత్యధికులు పగలు ఉద్యోగాలు చేసుకొని రాత్రిళ్లు కళాశాలలో చదువుకుని డిగ్రీలు సంపాదించు కోవాలని ఆసక్తితో చేరినవారు.

కొద్ది మంది విద్యార్థులు సీట్లు దొరకక రాత్రి కళాశాలలో చేరినవారు విద్యపట్ల విద్యార్థులకు ఎంత ఆసక్తి వున్నప్పటికీ తరగతుల నిర్వహణలో అంతరాయాలు యేర్పడి ఆసక్తి సన్నగిల్లిపోతున్నది

ప్రధానమైన అంతరాయం

సుమారు ఆరు నెలలనుంచి రాత్రిఎనిమిది గంటలకు విద్యుచ్ఛక్తి ఆగి లైట్లుపోతున్నవి. తిరిగి లైట్లు వచ్చుటకు కనీసం 45 నిమిషాలు పైగా పడుతున్నది వున్న పెట్రో మాక్సు లైట్లు వెలిగేస్థితిలేక క్లాసులు నిర్వహించుటలో తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది.

కళాశాలకు గ్రంథాలయమున్నది కాని సాయంత్రం 6 గంటలకు మూసివేయుట వలన రాత్రి కళాశాల విద్యార్థులు కళాశాల గ్రంథాలయాన్ని వినియోగించు కొనలేక పోతున్నారు.

సైకిల్ భద్రపరిచినందుకు రోజుకు 15 పైసలు చెల్లించటం విద్యార్థులకు తలకు మించిన బరువుగావున్నది.

పాలకవర్గం తక్షణం జోక్యంకలిగించు కొని కరెంటుకోతవలన లైట్లుపోతుండుటచే వీలుగా జనరేటర్‌ను ఏర్పరచాలి కళాశాల గ్రంథాలయాన్ని కనీసం రాత్రి 9 గంటల వరకైనా తెరచివుంచాలి.

సైకిల్ స్టాండులో సైకిల్ అద్దె రోజు 15 పైసలు వసూలు చేయటం మాని ప్రత్యామ్నాయ పద్ధతులను ఆలోచించాలి.

భారత్ అంతరంగిక సుస్థిరతపట్ల టర్కీ ప్రభుత్వ ప్రశంస

విదేశాంగమంత్రి శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

అత్యవసరపరిస్థితికాలంలో తీసుకున్న అనేక చర్యల ఫలితంగా సాధించబడిన అంతరంగిక సుస్థిరత నూతన ఆర్థిక వ్యవస్థపట్ల టర్కీ ప్రశంసలు తెలియ జేసిందని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ విలేకర్లకు తెలియ జేశారు.

అంకారానుండి తిరిగివచ్చిన అనంతరం ఢిల్లీ విమానాశ్రయంలో శ్రీ చావన్ విలేకరులతో మాట్లాడుతూ భారత దేశాన్ని గురించి మరింతగా తెలుసుకోవాలని వారు భావిస్తున్నట్లు టర్కీ నాయకులతో తాను జరిపిన చర్చల సందర్భంగా తాను అవగాహన చేసుకున్నానని అన్నారు.

ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగుపరచేందుకు ప్రధాన మంత్రి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని గురించి, దాన్ని అమలు జరుపుతున్న తీరును టర్కీ నాయకులకు వివరించానని అన్నారు. అత్యవసర పరిస్థితివల్ల సాధించిన విషయాలను పరిరక్షించుకునేందుకు చేస్తున్న కృషిని కూడా వివరించానని అన్నారు.

టర్కీ విదేశాంగ మంత్రితో అందుతో పాటు ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన అన్ని అంశాలను, పరస్పరం ఆసక్తిగల అంతర్జాతీయ సమస్యలను చర్చించానని చెప్పారు. చర్చలు అరమరికలు లేకుండా స్నేహపూరితవాతావరణంలో జరిగాయన్నారు.

ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్రీయ, సాంకేతిక సహకారంపై రెండు దేశాల మధ్య ఒప్పందం కుదరడం తన పర్యటనవల్ల సాధించబడిన నిర్దిష్ట ఫలితమని అన్నారు.

వాణిజ్య చర్చలు జరిపేందుకు భారత దేశానికి ప్రతినిధివర్గాన్ని పంపేందుకు టర్కీ అంగీకరించిందని అన్నారు. విశాలమైన అన్ని రంగాలలో వివిధ స్థాయిలలో ద్వైపాక్షిక సంబంధాలను విస్తృతం చేయటానికి రెండు దేశాలమధ్య ప్రతినిధివర్గాలమార్పిడి తరచుగా జరగగలదని అన్నారు.

గతంలో ఏర్పాటుచేయబడిన భారత - టర్కీ సంయుక్త కమిషన్ తిరిగి తన కార్యకలాపాలను ప్రారంభించే విధంగా చేయటానికి, ఆర్థిక సహకారానికి చర్యలు తీసుకొనేందుకు తీసుకున్న నిర్ణయం మరో ప్రధానమైన నిర్ణయమని అన్నారు.

రెండు సంవత్సరాల సాంస్కృతిక ఒప్పందంక్రింద రెండు దేశాల ప్రతినిధి వర్గాలను పరస్పరం మార్పిడి చేసుకుంటాయని అన్నారు.

టర్కీ అధ్యక్షుడు ప్రధానితో జరిపిన చర్చలు చాలా స్నేహపూర్వకంగా జరిగాయని, భారత రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలను వారికి తెలియజేశానని అన్నారు.

రెండు దేశాల ఐక్యతలను పరస్పరం తెలుసుకొనేందుకు తన పర్యటన దోహదం చేసిందని చెప్పారు.

క్లిష్టంగా వున్న అంతర్జాతీయ పరిస్థితి వర్ధమాన దేశాలను అది ఏవిధంగా దెబ్బ తీస్తున్నదీ చర్చించామని అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ చావన్‌కు విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బిపిన్ పాల్ దాస్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా, టర్కీలో దౌత్యాధికారులు స్వాగతం చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాల ప్రజలకు తగిన సాయం

—మంత్రి శ్రీ మునిస్వామి హామీ

కర్నూలు ఏప్రిల్ 4

శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాల ప్రజలకు ప్రభుత్వం తగు సహాయం అంద చేస్తుందని రాష్ట్ర మత్స్యశాఖమంత్రి శ్రీ మునుస్వామి వెల్లడించారు

నిన్న నందికొట్కూరు తాలూకాలోని పసమలపాడు గ్రామంలో శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాల పునరావాస కార్యక్రమ సదస్సుకు శ్రీ మునుస్వామి ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా తెలిపారు

ఈ సదస్సుకు శాసన సభ్యులు శ్రీ ఎం సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు

ఈ ప్రాజెక్టు క్రింద 38 గ్రామాలలోని లక్షమంది ప్రజలు ముంపుకు గురిఅవుతారు

ఈ గ్రామాల ప్రజల సమస్యలపై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుతో చర్చలు జరుపుతానని, భూసేకరణచట్టంక్రింద లభించిన మిగులు భూమిని తగిన నష్ట పరిహారం ప్రాతిపదికపై వీరికి ఇవ్వడానికి వీలుందేమో చూస్తామని ఆయన తెలియజేశారు. ఈ విషయంలో బలహీనవర్గాలు సన్నకారు రైతులు పూర్తి న్యాయంపొందుతారన్నారు.

హరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వంఎన్ని చర్యలు తీసుకొన్నప్పటికిని వారు, విద్యా రంగంలో ఆర్థికరంగంలో అభివృద్ధి చెందలేదన్నారు.

హరిజనులలో మాల, మాదిగ అనే ఉపకులాలు ఉండటంపట్ల ఆయన విమర్శిస్తూ, హరిజనులలో అంతరానితనాన్ని తొలగించాలని ఆయన అన్నారు.



ఆదివారంనాడు ఏలూరులో జరిగిన పశ్చిమగోదావరి జిల్లా పంచాయితీ మహాసభను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాస్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (యం పి) కలెక్టర్ శ్రీ జి కుమారస్వామిరెడ్డి ప్రభృతులను చూడొచ్చు

హరిజనుల ఇళ్ళస్థలాలకు రు. 15 కోట్లు : ముఖ్యమంత్రి ప్రకటన

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 5

హరిజనుల ఇళ్ళ స్థలాల కొనుగోలుకు ఈ సంవత్సరం రు 15 కోట్లు ఖర్చు చేయబడుతుందని, వచ్చే సంవత్సరానికి ప్రతి హరిజన కుటుంబానికి ఒక ఇంటి స్థలం సమకూరగలదని నిన్న యిక్కడ పశ్చిమ గోదావరి జిల్లా హరిజన మహాసభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియచేశారు.

హరిజనులకు ఉద్యోగ నియామకాల్లో 14 శాతం కేటాయింపును అమలు పరచని వారిని శిక్షించడం జరుగుతుందని అన్నారు

హరిజనులు కుటుంబనియంత్రణను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

సభకు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు.

అంతకు ముందు జిల్లా కలెక్టరు శ్రీ జి కుమారస్వామిరెడ్డి స్వాగతం చెప్పారు.

సభలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాస్ ప్రసంగిస్తూ ప్రభుత్వం చేపట్టిన చర్యలను అమలుజరిపించుకొనుటకు హరిజనులు కలిసికట్టుగా కృషిసల్పాలని, కులవ్యవస్థ నిర్మూలనకు కులాంతర వివాహాలు మార్గమని అన్నారు

శ్రీయుతులు మూర్తిరాజు, సాలి వెంకట్రావు (శాసన సభ్యులు) కొమ్మారెడ్డి సూర్యనారాయణ (పార్లమెంటు సభ్యులు), ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ కోండ్రు సుబ్బారావు, (శాసన మండలి సభ్యులు) హరిజనుల సమస్యలను వివరించారు

అంతకుముందు టౌనుహాలులో శ్రీ పీరా వెంకటరావు అధ్యక్షతన విషయ నిర్ణయ సభ జరిగింది. శ్రీ తాడేపల్లి మునసయ్య సభను ప్రారంభించారు

శ్రీయుతులు కోండ్రు సుబ్బారావు గొట్టుముక్కల వెంకన్న ప్రభృతులు ప్రసంగించారు జిల్లాలోని నలుమూలల నుండి దాదాపు 15 వందల మంది ప్రతినిధులు హాజరయ్యారు

హరిజనులకు భూములు, ఇళ్ళస్థలాల పంపిణీ విద్యా అవకాశాలు ఇతోధికంగా కల్పించాలని ఇంకా మరికొన్ని తీర్మానాలను ప్రతినిధుల సభ ఆమోదించింది (పి.వి)

గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి బృహత్ పథకం

శ్రీ దేవరాజ్ ఉర్స్ వివరణ

లూధియానా, ఏప్రిల్ 5

గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు గృహ వసతి కల్పించేందుకు తమ ప్రభుత్వం బృహత్ పథకాన్ని చేపట్టిందని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

గత మూడు సంవత్సరాలలో 80 వేల గృహాలు నిర్మించినట్లు, 28 వేల గృహాల నిర్మాణంలో వున్నట్లు మరో 80 వేల గృహాలను ప్రభుత్వం నిర్మించాలనుకున్నట్లు ఆయన తెలిపారు

ఇక్కడ పంజాబ్ గృహనిర్మాణ సంస్థచే నిర్మింపబడిన కాలనీకి ఆయన అధ్యక్షత వహించారు. ఆయన తన ఉపన్యాసంలో కర్నాటక రాష్ట్రంలో 7½ లక్షల మంది ఇండ్లులేని వారున్నారని వారిలో 6 లక్షల మందికి ఇంటి స్థలాలు ఏర్పాటు చేసినట్లు తక్కినవారికి ఈ సంవత్సరం చివరకు ప్లాట్లు ఏర్పాటు చెయ్యబడతాయన్నారు

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ 1 36 ఎకరాల విస్తీర్ణంలో నిర్మింపబడిన కాలనీకి ప్రారంభోత్సవంచేస్తూ ఇప్పటి వరకు రు. 44 లక్షలు గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు స్థానిక పరిపాలనా యంత్రాంగం 6 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు

వరిసాగులో ఉత్తమ సమితిగా పెనుమంట్ర

ఖరీఫ్ విస్తీర్ణములో అధిక దిగుబడి వరి వంగడాలు సాగు చేయించినందుకు మరియు ప్రతి గ్రామంలో వరిపొలాల్లో 'కాలిబాటలు' ఆక్రమిత విస్తీర్ణములో తీయించినందుకు పశ్చిమగోదావరిజిల్లాలో 75-76 సంవత్సరపు ఉత్తమ పంచాయతీ సమితిగా "పెనుమంట్ర" ఎన్నికై జిల్లాలో ప్రథమ స్థానంపొందింది. పతకంను పొందినదని శ్రీ పి నర్సింహారావు (బి డి ఒ) తెలియజేశారు.

శ్రీ వేగెల వెంకటరెడ్డి (వెలగలజారి పాలెం), శ్రీ చింతలపల్లి గవిరాజు (సిద్ధాంతం)లు ఆక్రమిత విస్తీర్ణములో సాధించి ఉత్తమ రైతులుగా గెలుపొంది బహుమతులు పొందారు. సకాలంలో రైతులకు సరసమైన సౌకర్యములు ఏర్పరచి "వరిరి గ్రామ సొసైటీ ఉత్తమ సహకార సంఘంగా బహుమతి నందుకున్నది.

ఇటీవలె ముగిసిన పశ్చిమగోదావరిజిల్లా వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనలో 1300 ప్రదర్శనా వస్తువుల్లో పెనుమంట్ర సమితి 350 ప్రదర్శన వస్తువులు పేశకంది సంపి జిల్లాలో ద్వితీయస్థానం పొందింది

(ప్రదర్శనలో ప్రథమ బహుమతులు పొందిన ముఖ్యులు శ్రీ డి సత్యనారాయణ రాజు - పెనుమంట్ర శ్రీ యస్ బాపిరాజు - మంచిలి శ్రీ యస్ వెంకటరెడ్డి (యస్ ఇ. వర్ర): పది ప్రథమ, ఏడు ద్వితీయ, 8 తృతీయ బహుమతులు సాధించి జిల్లాలో పెనుమంట్ర సమితి అగ్రగామి యైనది !!!

రాష్ట్రంలో 74.75 సం ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన అత్తిలి పెనుమంట్ర సమితికి.

దాళ్వా సాగు

పశ్చిమ గోదావరిజిల్లా పెనుమంట్ర సమితిలో 40 800 ఎకరములు. దాళ్వాసాగుకు క్రీయబడి నుండి సమితి సిబ్బంది విస్తృత ప్రచారంతోపాటు కరపత్రములు, గోడ వార్తాపత్రికలు, స్లైడ్సు, పోస్టర్లు ద్వారా దోమపోటు నివారణ చర్యలు, తెల్ల దోమ [illegible] 50,000 రూ [illegible] పంటలకు రైతులకు స్వల్పకాలిక ఋణాలుగా బట్వాడా జరిగింది

సమితి సిబ్బంది సూచనల - క్రిమి సంహారక పరికరాల సరఫరా ముమ్మరంగా జరిగి చిన్న పొట్టదశలో వరి మొదళ్ళపై పన్ను లక్షణంచేయడంతో దోమపోటు అధికము కాకుండా అదుపులో పెట్టినట్లు భావించబడుతుంది ఎక్కువ విస్తీర్ణం ఆర్. పి. 4.14 శాతం పదిరోజుల్లో కోతకువస్తున్నది తెల్లహంస సూర్యాస్త్య జరుగుతున్నవి రాబడి తృప్తిగా వుంది అంచింది దిగుబడులు దోమకాటువల్ల కొద్ది నష్టమున్నా గిట్టుబాటు ధర వుండి మార్కెటు జరిగిన పక్షంలో నష్టం వుండదని రైతాంగంభావిస్తున్నది.

శ్రీ ప్రకాశరావు (గోమోర్ - దవుల విశిష్టత విశదీకరించి వివరించారు శ్రీ సత్యనారాయణ వందనసమర్పణ చేశారు సభ అనంతరం సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయబడింది

హెచ్. బి 4 సజ్జవిత్తనాల ఉత్పత్తి క్షేత్రం

బూర్గంపాడు సమితిలోని అమరవరం గ్రామంలో అభ్యుదయ రైతు,శాసనమండలి సభ్యులు శ్రీ టి వెంకటప్పయ్య ప్రయోగాత్మకంగా 12 ఎకరాలలో హెచ్ బి 4 అనే కొత్తరకం సజ్జవిత్తనాల క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు

ఈ క్షేత్రాన్ని సాంకేతిక సలహాలక్రింద వ్యవసాయశాఖ అధికార్లు, జాతీయ విత్తనాల అధికార్లు పర్యవేక్షిస్తున్నారు.

ఈ విత్తనాలను జనవరి 14 తేదీ తర్వాత చల్లినట్లయితే 15 రోజుల్లో నాటుకు వస్తుంది ఇది ఎకరానికి 800 కేజీల వరకు పంట దిగుబడి నిస్తుందని అంచనా

అలాగే శ్రీ వెంకటప్పయ్య 8 ఎకరాలలో సి ఎస్ హెచ్ 5 అధిక దిగుబడి నిచ్చే క్రొత్తరకం జొన్నను గత సంవత్సరం నవంబరు 18 వ తేదీన వేసినారు. ఇది ఎకరానికి 25 వందలనుండి, 3 వేల కేజీల వరకు పంట దిగుబడినిస్తుంది,

2½ లక్షల ఎకరాలలో అధిక దిగుబడి వంగడాలు

ఖమ్మం జిల్లాలో రాబోవు ఖరీఫ్ పంటకాలంలో 2½ లక్షల ఎకరాలలో అధిక దిగుబడి నిచ్చే వివిధరకాల పంటలను వేయాలనే ప్రతిపాదన వున్నట్లు గత నెల 27 వ తేదీన జరిగిన జిల్లా సమన్వయసంఘ కమిటీ సమావేశంలో కలెక్టరు శ్రీ పి వి. ఆర్. కె ప్రసాద్ తెలియజేశారు

ఈ సంవత్సరం రైతులకు వివిధ రకాల పంటలగురించి తెలియజేసే ప్రదర్శనా క్షేత్రాలకు అధిక ప్రాముఖ్యత విస్తున్నట్లు ఆయన తెలిపారు.

సమితులలోని ఆయా ప్రదర్శనా క్షేత్రాల అభివృద్ధికి బి డి వోలు బాధ్యులుగా వుంటారు ఈ క్షేత్రాలకు అవసరమయిన అన్ని సౌకర్యాలను వ్యవసాయశాఖ సరఫరా చేస్తుంది

ఖమ్మం భద్రాచలం, సహకార కేంద్ర బ్యాంకులు ఖరీఫ్‌పంట కాలంలో రైతులకు వ్యవసాయ ఋణాలక్రింద రు 10 కోట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు

దోమకాటు నుండి సస్యరక్షణకు చర్యలు

అంబాజీపేట, ఏప్రిల్ 4

పి గన్నవరం, కొత్తపేట పంచాయితీ సమితులలో దాళ్వాపంట కాలములో పంటలకు అకస్మాత్తుగా వ్యాపించిన దోమకాటుకు వ్యవసాయశాఖ అధికారులు సస్యరక్షణ చర్యలు విరివిగా తీసుకుంటున్నారు ముఖ్యంగా పాత గన్నవరం పంచాయితీ సమితిలో యీ దోమకాటు 90 శాతం నివారించబడినదని, బి హెచ్ సి 10 శాతం కార్బొరిల్ డస్టుకలిపి డస్ట్ చేస్తే మిగతా దోమకాటు కూడా నివారించబడుతుందని సమితి మండలి వికాసాధికారి శ్రీ పి వెంకటేశ్వరరావు తెలియజేశారు. జిల్లా వ్యవసాయశాఖాధికారుల పర్యవేక్షణలో సమితి వ్యవసాయశాఖ సిబ్బంది రైతుల వద్దకు స్వయంగా వెళ్ళి సస్యరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. పెద్ద నష్టం వాటిల్లలేదని రైతులు తెలియజేశారు

రైతు జనోత్సవం

కోరమండల్, ప్యారీ సంస్థలచే

బందరు, ఏప్రిల్ 1

బందరు తాలూకా నందిగామ గ్రామములో మార్చి 28వ తేదీన కోరమండల్, ప్యారీ సంస్థలు స్థానిక రైతులతో కలిసి రైతు జనోత్సవం జరిపారు

సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి దక్షిణామూర్తి, దాళ్వా వరిపైరు పండించటంలో తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి రైతులను హెచ్చరించారు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆశీర్వాదం, మరియు ఇతరులు తమ ప్రసంగంలో, వరిపైరుకు రసాయనిక ఎరువుల వాడకం, దోమపోటు నరికట్టుట మొదలగువిషయాలను గురించి చర్చించారు కంపెనీ ప్రతినిధులు డా।। శర్మ శ్రీప్రసాద్,

ఏ. ఐ. ఆర్. అసిస్టెంట్ న్యూస్ ఎడిటర్ గా శ్రీ సుబ్బారావు

హైదరాబాద్, ఏప్రిల్ 5

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అసిస్టెంట్ న్యూస్ ఎడిటర్‌గా శ్రీ వల్లూరి సుబ్బారావు ఈ నెల 2 వ తేదీనుండి బాధ్యతలను స్వీకరించారు.

ప్రకాశం జిల్లాలో ఏప్రిల్ 10 నుండి 15వరకు పాదయాత్ర దళ ప్రచారం

జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యాన

ఒంగోలు, ఏప్రిల్ 4

ప్రకాశంజిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యాన ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకై ఏప్రిల్ 10 నుండి 15 వ తేదీ వరకు 5 తాలూకాల నుండి 5 మహిళా పాదయాత్ర దళాలు 60 గ్రామాలలో విస్తృత ప్రచారం గావించాలని జిల్లామహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం నిర్ణయించింది ఒక్కొక్క మహిళా పాదయాత్ర దళంలో 20 మంది 60 మంది వరకు మహిళలు పాల్గొంటారు

పాదయాత్రదళ ప్రచార కార్యక్రమం అనంతరం రెండవదశ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్, మే మాసాలలో జిల్లా మొత్తంమీద 100 గ్రూపు మీటింగులను నిర్వహిస్తుంది

రాష్ట్రం మొత్తంమీద అత్యధికసంఖ్యలో వయోజన మహిళా పాఠశాలలను నిర్వహించి ప్రదేశ్ సమాఖ్య నుండి ప్రథమ బహుమతి పొందిన ప్రకాశంజిల్లా సమాఖ్య ఏప్రిల్ 1 వ తేదీనుండి జిల్లాలో తిరిగి 64 క్రొత్త వయోజన మహిళా పాఠశాలలను ప్రారంభించాలని కూడ నిర్ణయించింది

ఒంగోలులో శ్రీమతి పేరవల్లి జనక పున్నమ్మ అధ్యక్షతన జరిగిన జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి సరళాదేవి పాల్గొన్నారు ప్రస్తుత పరిస్థితులు, మందకొడిగా సాగుతున్న 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలును త్వరిత పరిచేందుకు ప్రజానీకరణ అవసరమని, అందులో భాగంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని సమావేశం నిర్ణయించింది చర్చల అనంతరం సమావేశం పై మేరకు నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించింది

లైబ్రరిల చట్టాల మార్పుపై అభిప్రాయ సేకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ ఏప్రిల్ 5

రాష్ట్రంలో లైబ్రరీల చట్టాన్ని మార్పు చేయటానికి, వాటిని అభివృద్ధి పరిచేందుకు పబ్లిక్ లైబ్రరీలసంస్థల ప్రతినిధులను లైబ్రరీ సంస్థలను గ్రంథాలయ ఉద్యమంలో అభిరుచివున్నవారిని తదితరులను ఇంటర్వ్యూ చేసి వారిసూచనలను రికార్డు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీలసమీక్ష కమిటీ ప్రతిపాదించింది

జంట నగరాలలోని వ్యక్తుల అభిప్రాయాలను తెలుసుకునేందుకుగాను ఈ నెల 7, 8 తేదీలలో సిటీ సెంట్రల్ లైబ్రరీలో కమిటీ మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది

ఈ సమీక్షకమిటీకి చైర్మన్‌గా హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ గోపాలరావు ఎక్బోటేను ప్రభుత్వం నియమించింది

వరంగల్, నిజామాబాద్ విశాఖపట్నం విజయవాడ, తిరుపతిలను సందర్శించి అభిప్రాయాలను సేకరించి రికార్డు చేయాలని కూడా కమిటీ సూచించింది ఈ పర్యటన తేదీలను త్వరలో ప్రకటిస్తారు

శ్రీ ఆరుట్ల మృతికి భలేరావ్ సంతాపం

హైదరాబాద్, ఏప్రిల్ 5

మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్ యస్ భలేరావ్ ఆంధ్రప్రదేశ్ సి. పి. ఐ కౌన్సిలుకు పంపిన ఉత్తరంలో శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు

అమ్మకము

మంచి రన్నింగ్ కండిషనులో ఉన్న విల్లీస్ జీప్, 1 5 కె వాట్సు 220 V A/C డీజల్ జనరేటరు 16 యం యం యుగ్రేకా సౌండు ప్రొజెక్టరు అమ్మబడును

వివరాలకు : డాక్టర్ డి రంగప్రసాద్,
సెంట్రల్ ఎక్సైజు ఆఫీసు ఎదురుగా
కొత్తపేట, గుంటూరు-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ఆర్ & బి) శాఖ

సవరణ నోటిఫికేషన్

నెం 11422/D2/ 2 తేది 24 3.76

చిట్ టెండరు నోటీసు నెం 22/75-76 తేది 2 3-76 కు సవరణ

చిట్ టెండరు నోటీసు నెం 22/75 76 తేది 2 3.76 లో తెలియజేయబడిన అయిటం నెం 4కు సంబంధించిన పనిపేరు ఈ క్రింది విధంగా చదువుకోవాలి.

ఉన్నది నందిపాడు - బోర్నాల్ రోడ్డు కి మీ 12 00 నుండి 20.00 వరకు ప్రత్యేక మరమ్మతులు.

చదువుకొనవలసినది : నందిపాడు - బోర్నాలరోడ్డు కి మీ 2 00 నుండి 12 00 వరకు ప్రత్యేక మరమ్మతులు

నోట్ ఒరిజినల్ చిట్ టెండరు నోటీసు నెం 22/75-76 తేది 12.3.76 లోని ఇతర షరతులలో ఏవిధమైనమార్పులు లేవు

జి. ఆల్బర్ట్,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి డబ్ల్యు డి (ఆర్ & బి),
నెల్లూరు సర్కిల్ నెల్లూరు.

DIPR 594/76

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రేవుల వేలము నోటీసు

పి డబ్ల్యు.డి (ఆర్ & బి) భద్రాచలం - ఖమ్మం జిల్లాలో యున్న కూనవరం, తాలిపేరు కొండాపురంవాగులపై రేవులు ఒక సంవత్సరమునకు అనగా 1-6-1976 నుండి 30-4-1977 వరకు నడుపుకొనుటకు హక్కు. ఆ యా తేదీలలో ఉదయం 11 గంటలకు ఆ యా స్థలములలో ప్రభుత్వాధికారులచే వేలం వేయబడును వదరు రేవుల పాటదారులకు పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) స్పెషలుడివిజను భద్రాచలంవారి కార్యాలయము నుండిగాని అసిస్టెంటు ఇంజనీరు (ఆర్ & బి) భద్రాచలం వారి కార్యాలయము నుండిగాని పొందవచ్చును పాట కాలమందు కట్టవలసిన ధరావత్తు సొమ్ము మోతుబరి సర్టిఫికేటు, ప్రభుత్వమువారి పాట మొత్తమును యీ దిగువ ఆ యా రేవుల కెదురుగా గుర్తించబడినవి

వరుస నెం.	రేవుల పేరు	[illegible]	వేలము వేయు తేది	[illegible]	[illegible]	వేలము వేయు స్థలము మరియు ఆఫీసు పేరు
1	కూనవరం రేవు (భద్రాచలం తాలూకా) పై స్వంతము లేక కిరాయికి తెచ్చుకొని ఓడలు నడుపుటకు	రూ 10,000/-	20-4-1976	రూ 600/-	రూ 5,600/-	కూనవరంలో పారెస్టు(ట్రావెలర్స్)బంగ్లా వద్దఅసిస్టెంటు ఇంజనీరు (ఆర్ & బి) చింతూరు.
2.	తాలిపేరు రేవు (నూగూరు తాలూకా) పై స్వంతము లేక కిరాయికి తెచ్చుకొని ఓడలు నడుపుటకు	2,000/-	20-4-1976	100/-	550/-	దండుపేట పి డబ్ల్యు డి బంగ్లావద్ద అసిస్టెంటు ఇంజనీర్ (ఆర్ & బి) నార్తు భద్రాచలం
3	కొండాపురం వాగు చంద్రుపట్ల రోడ్డుపై స్వంతము లేక కిరాయికి తెచ్చుకొని ఓడలు నడుపుటకు	500/-	20-4-1976	50/-	350/-	ఆలబాక పి డబ్ల్యు డి బంగ్లా వద్ద అసిస్టెంటు ఇంజనీరు (ఆర్ & బి) నార్తు భద్రాచలం

(సం.) యం. ప్రకాశరావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి)
భద్రాచలం.

DIPR 555/76

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల & విద్యుచ్ఛక్తిశాఖ, కృష్ణా, గోదావరి డెల్టా డ్రైనేజి పథకం

టెండర్ నోటీస్ నెం. 16/75-76

వర్తైన తరగతికిచెందిన రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి 27-4-76 మధ్యాహ్నం 3 గం।।వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ నీటిపారుదల సర్కిల్, ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా తమకార్యాలయంలో సీలు వేయబడిన టెండర్లను స్వీకరిస్తారు అదేరోజున హాజరైన టెండరుదారుల, వారి అధికారపూర్వక ఏజెంట్ల సమక్షంలో మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్లను తెరుస్తారు

వరుస నెం.	పని పేరు	ఇ ఎమ్ డి		[illegible]	[illegible]	[illegible]
		[illegible]	[illegible]			
1	2	3	4	5	6	7
1)	తూర్పుగోదావరి జిల్లా చెక్ డ్రైన్ 8 మీ 22 40 వద్ద సింగిల్ లేన్ 'ఎ' క్లాసు బ్రిడ్జి నిర్మాణం	రూ 2,700/-	రూ 1 800/-	ఎల్ ఎస్	6 నెలలు	రూ పై 41 70

1 సీలువేయబడిన కవరులో టెండర్లనువుంచాలి ఆ కవరుపై టెండరుదారుని పేరు చేపట్టబోయే పనిపేరు వివరంగా వ్రాసి దానిని సూపరింటెండింగు ఇంజనీరు, నీటిపారుదల సర్కిల్ ఏలూరు పశ్చిమగోదావరిజిల్లాకు పంపాలి

2 టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 19.4.76

3 టెండరు షెడ్యూళ్ళ ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డ్రైనేజ్ డివిజన్ నం 1 కాకినాడ తూర్పుగోదావరి పేర జమచేస్తూ 882 పి డబ్ల్యు రెమిటెన్సెస్ - పి డబ్ల్యు ఆదర రెమిటెన్సెస్ ఖాతాకు ట్రెజరీలో కట్టాలి ఆ చలానాను టెండర్ షెడ్యూల్‌కై పంపే దరఖాస్తుతో జతపరచాలి

4 షెడ్యూళ్ళను 21 4 76 నుండి 23 4.76 వరకు ఆఫీసు పనివేళలలో వ్యక్తిగతంగా సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్, ఏలూరునుండి పొందవచ్చును

5 ఎటువంటి కారణాలు చెప్పకుండా ఏ ఒక్క లేదా అన్ని టెండర్లను తిరస్కరించేహక్కు సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్, ఏలూరు కలిగియున్నారు

(సం.) ఎస్. వి. లక్ష్మీపతిరావు, 23/3
సూపరింటెండింగు ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ ఏలూరు

DIPR 587/76

Soviet
CHILDREN'S BOOKS

S. No	Author	Title	Rate Rs Ps
1.	.	Ukrainian Folk Tales	3-50
2.	. .	The Fire-Bird	3-75
3	N Dubov	A Boy by the Sea	2-20
4	Alexander Raskin	When Daddy was a little Boy	1-20
5.	Victor Bunidin	Cars Going Everywhere	1-00
6	Sergei Voronin	Nine White Swans	0-60
7	Valentin Katayev	Rainbow-Flower	1-00
8.	N. Gernet	Clever Masha	0-70
9	..	Dancing Perch	0-80
10	Sh Beyshenaliev	The Horned Lamb	0-80
11	A. Kononov	New Year's in Sokolniki	0-25
12	Y Averenkov	Whose is the Sun	0-75
13	Valery Suslov	Who's the strongest	0-80
14	A I. Ulyanova	Lenin s Boyhood and Adolescence	0-40
15	....	Good for Ginger	0-65
16	....	Misha Bear	0-40
17.	....	Piggy	0-40

(Postage Extra)

AVAILABLE WITH ALL LEADING BOOK-SELLERS

· For further particulars ·

VISALAANDHRA PUBLISHING HOUSE
Machavaram :: VIJAYAWADA-520004

VISALAANDHRA BOOK HOUSE
HYDERABAD - ANANTAPUR - VISAKHAPATNAM

విముక్తి పోరాటాలకు సోవియట్ సహాయం

విశాఖ తాలూకా కమ్యూనిస్టు సమితి జనరల్ బాడీ, సమావేశంలో షకిరోవ్ ఉద్ఘాటన

విశాఖపట్నం, ఏప్రిల్ 4

ప్రపంచంలో ఎక్కడ జరిగినా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు, విముక్తి పోరాటాలకు సోవియట్ యూనియన్ సహాయాన్ని అందిస్తుందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ నాయకుడు షకిరోవ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

విశాఖ తాలూకా కమ్యూనిస్టు సమితి జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 25వ మహాసభ నిర్ణయాలను 10 వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను ఆయన వివరించారు

భారతదేశంలో సామ్రాజ్యవాద శక్తులను మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను ప్రతిఘటించి పోరాటం సల్పుతున్న అభ్యుదయ ప్రజాతంత్ర శక్తులకు ఆయన సంఘీభావాన్ని ప్రకటించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కష్ట సుఖాలలో తాము భాగం పంచుకోగలమని ఆయన అన్నారు.

భారత, సోవియట్ మైత్రి దేశాల క్రియాశీల సైన్యంలో అంతర్భాగమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శ్రీ డాంగే చేసిన ప్రసంగంలోని భాగాన్ని ఆయన ఉటంకించారు.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రగతిశీలమైనదని పేర్కొంటూ దాని విజయానికి ప్రగతిశీల, ప్రజాతంత్ర శక్తులు జరుపుతున్న కృషి విజయవంతం కాగలదన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తూ షకిరోవ్ తన ప్రసంగాన్ని ముగించారు.

అనంతరం తాలూకా కమ్యూనిస్టు సమితి తరపున ప్రతినిధి వర్గానికి కానుకలందచేశారు

సోవియట్ ప్రతినిధివర్గం తరపున షకిరోవ్ తాలూకా కమ్యూనిస్టుసమితికి లెనిన్ విగ్రహాన్ని బహూకరించారు

తొలుత విద్యార్థి సమాఖ్య, యువజన సమాఖ్య, హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ మహిళాసమాఖ్య రిక్షావర్కర్స్ యూనియన్, విశాఖ ఎంప్లాయీస్ యూనియన్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రైల్వే వర్కర్స్ యూనియన్, బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆర్. టి. సి వర్కర్స్ యూనియన్ల తరపున, వివిధ పార్టీ శాఖల తరపున ప్రతినిధివర్గాన్ని పూలమాలలతో ముంచెత్తారు

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యం. అంజనేయులు స్వాగతం పలికారు.

నేటి మధ్యాహ్నం 1½ గంటలకు సోవియట్ ప్రతినిధివర్గం విమానంలో హైదరాబాద్ బయలుదేరి వెళ్ళింది

విమానాశ్రయంలో తామ్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ యం. వి భద్రం, ఈడ్పుగంటి నాగేశ్వరరావు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె గురుమూర్తి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం అంజనేయులు వీడ్కోలు యిచ్చారు

బీరుట్ సమీపంలో తిరిగి పోరాటం

బీరుట్, ఏప్రిల్ 4

బీరుట్‌కు తూర్పుగా గల రాజ కొండల ప్రాంతంలో ప్రత్యర్థి సైనిక దళాలమధ్య నేడు పోరాటం ప్రజ్వరిల్లింది.

బీరుట్‌లో కూడా ముస్లిమ్ క్రిస్టియన్ సాయుధ దళాల మధ్య కాల్పులు జరిగాయి

రెండు రోజుల క్రితం కాల్పుల విరమణకు ఒప్పందం జరిగిన విషయం పాఠకులకు విదితమే. అంతర్యుద్ధాన్ని విరమింప జేసేందుకు రాజకీయ నాయకులు ప్రయత్నాలు సాగిస్తున్నప్పటికీ నేడు కాల్పులు జరిగాయి

కొమొరో రిపబ్లిక్‌లో పలువురి అరెస్టు

కుట్ర ఆరోపణపై

మొరోనీ ఏప్రిల్ 4

కొమొరో రిపబ్లిక్ నూతన అధ్యక్షుడు అలీ సోయిలీని హత్య చెయ్యడానికి, పదవీ భ్రష్టుడైన అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్లా అనుయాయులు కుట్ర జరపటానికి ప్రయత్నించగా, అది విఫలం చేసినట్లు విన్న వచ్చిన వార్తల అనంతరం, కొమొరో అధికారులు అనేక మందిని అరెస్టు చేశారు. కొమొరో రిపబ్లిక్‌లో అన్ని రాజకీయ కార్యకలాపాలను నిషేధించారు

ఆ విధంగా అరెస్టు చేయబడిన వారిలో మాజీమంత్రి ఒమర్ టోమూ సయీద్ హసన్ సయీద్ హాషిమ్ (అబ్దుల్లా అనుకూల ఉదిమాపార్టీ ప్రధాన కార్యదర్శి), సర్జన్ డాక్టరు సయీద్ ఒకరీటూటీ, పలువురు ఉదియాపార్టీ సభ్యులు ఉన్నారు

ఇస్లాం దేశాల సభ ప్రారంభం

లండన్, ఏప్రిల్ 4

ఇస్లాం దేశాల అంతర్జాతీయ సభ గత రాత్రి ఇక్కడ ప్రారంభమైంది

సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ అల్ ఫైజల్ ప్రసంగిస్తూ ఇస్లాం సందేశానికి అధికతర ప్రాముఖ్యం ఇవ్వాలని కోరారు

ఇస్లాం సభ యూరప్‌లో జరగడం ఇదే మొదలు.

శాక్స్‌బే రాజీనామా చెయ్యరట

న్యూయార్క్, ఏప్రిల్ 4

న్యూఢిల్లీలో అమెరికా రాయబారి విలియం శాక్స్‌బే, తన పదవికి రాజీనామా యివ్వకుండా, పదవీకాలం పూర్తయ్యేవరకు పని చెయ్యాలని వాంఛిస్తున్నారు

అమెరికాలోని భారతీయుల అసోసియేషన్ సమావేశంలో భారత రాయబారి శ్రీ టి ఎన్ కౌల్ ప్రసంగిస్తూ, పై విషయం తెలిపారు

నిన్న శనివారం నాడు వాషింగ్టన్‌లో ఉభయులు కలుసుకున్నారు.

తాను రాజీనామా చేయనున్నట్లు వచ్చిన వార్త వాస్తవం కాదనీ, తాను భారతదేశాన్ని ప్రేమిస్తాననీ, తాను అక్కడ సంతోషంగానే వున్నాననీ, అదు వేర తిరిగి తాను భారతదేశం వెళ్ళిపోతాననీ శాక్స్‌బే చెప్పినట్లు కౌల్ తెలిపారు

శాక్స్‌బీ రాయబారి పదవికి రాజీనామా యిచ్చి అమెరికా వెళ్ళిపోతారని వచ్చిన వార్త పాఠకులకు విదితమే

వనస్పతి తయారీకి ఆయిల్ వినియోగం

వ్యవసాయమంత్రిత్వశాఖ ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

వనస్పతిని ఉత్పత్తి చేయటంలో వినియోగించే ఆయిల్‌లో కనీసం 10 శాతం దిగుమతి చేసుకున్న ఆయిల్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి

ఈమేరకు కేంద్రవ్యవసాయ మంత్రిత్వశాఖ జారీచేసిన ఉత్తర్వు ఏప్రిల్ ఒకటవ తేదీనుండి అమలులోకి వస్తుంది

వ్యవసాయ మంత్రిత్వశాఖ జారీచేసిన ఉత్తర్వులో ఈ క్రింది విధంగా వుంది

ఇటీవల మాసాలలో వనస్పతి ఉత్పత్తి బాగా మెరుగుపడింది నెలకు సరాసరిన 50 వేల టన్నుల వనస్పతి ఉత్పత్తి చేయబడుతున్నది ఈ స్థాయిలో ఉత్పత్తి కొనసాగించేందుకు సంవత్సరానికి 6 3 లక్షల టన్నుల ఆయిల్ అవసరమవుతుంది వనస్పతి తయారీకి ఉపయోగించటంలో అనుమతించబడిన ఆయిల్ దేశంలో తగినంతగా లభ్యంకావటంలేదు ఆ మేరకు దిగుమతి చేసుకోబడిన ఆయిల్‌ను ఉపయోగించవలసి వస్తున్నది

అందువల వనస్పతి తయారు చేయటానికి వినియోగించే ఆయిల్‌లో కనీసం 10 శాతాన్ని దిగుమతి చేసుకున్న అయిల్‌ను ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది

నదిలో బస్సుమునిగి 50 మంది మృతి

దిగువ అస్సాంలో

దక్షిణసాల్మారా(అస్సాం), ఏప్రిల్ 4

దిగువ అస్సాంలో నేడు దక్షిణసాల్మారా వద్ద జింగిరాం నదిలో ప్రయాణీకులతో వెళ్తున్న బస్సు మునిగిపోవడంతో కనీసం 50 మంది ప్రయాణీకులు చనిపోయారు

బస్సు ఒక మలుపు తిరుగుతుండగా ప్రమాదం జరిగినట్లు అధికార వర్గాలద్వారా తెలిసింది.

ఇంతవరకు ప్రమాదస్థలంలో 24 మృతదేహాలు దొరికినట్లు తెలియజేశారు

ఐదుగురు ప్రయాణీకులు ఎటువంటి ప్రమాదం లేకుండా నదిలో యీది గట్టుకి చేరుకున్నారు

నేటి మధ్యాహ్నం లావాసేపటి వరకు పోలీసులు రక్షణ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

మార్కుల స్థానే గ్రేడింగ్ పద్ధతి ప్రవేశానికి నిర్ణయం

జబల్‌పూర్ ఏప్రిల్ 4

పరీక్షా పత్రాలను దిద్దటంలో సంఖ్యాపరంగా మార్కులు వేసే ప్రస్తుత పద్ధతిస్థానే వచ్చే విద్యాసంవత్సరం నుండి (76-77) గ్రేడింగ్ పద్ధతిని అమలు పరచటానికి దేశంలోని ఉత్తర దక్షిణ పశ్చిమప్రాంతాల యూనివర్సిటీలు నిర్ణయించాయి

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ సతీష్‌చంద్ర నేడిక్కడ పత్రికలవారికి పై విషయం తెలియచేశారు ఈ విషయంపై తూర్పు ప్రాంత యూనివర్సిటీలు ఇంకా ఒక నిర్ణయం తీసుకోవలసి వుందని ఆయన చెప్పారు

వచ్చే విద్యాసంవత్సరం నుండి అన్ని పాలిటెక్నిక్‌లను ఈ పద్ధతిని ప్రవేశ పెట్టాలని మధ్యప్రదేశ్‌లోని యూనివర్సిటీలు నిర్ణయించాయని చెప్పారు.

గ్రేడింగ్ పద్ధతిలో ఏడు ప్రమాణాలు వుంటాయని తెలిపారు

పరీక్షా పత్రాల [illegible] పాటను తగ్గించేందుకు, వివిధ సబ్జక్టులలో సమాన ప్రమాణాలను నెలకొల్పేందుకు ఈ పద్ధతిని ప్రవేశ పెడుతున్నట్లు అయన చెప్పారు.

తిరువూరు తాలూకా ఇస్కస్ ద్వితీయ మహాసభ

తిరువూరు, ఏప్రిల్ 4

తిరువూరు పట్టణ ఇస్కస్ ద్వితీయ మహాసభ గత నెల 28 వ తేదీ జరిగింది.

మహాసభకు ముఖ్య అతిధిగా పాల్గొన్న అడ్వొకేట్ శ్రీ బొన్నం వీరరాఘవయ్య (ప్రదేశ్ శాంతిసంఘ కార్యదర్శి) ప్రసంగిస్తూ భారత సోవియట్ సాంస్కృతిక సంఘాన్ని విస్తృత పరచాలన్నారు ఈ నాడు అమెరికా అనేక దేశాల్లో తనకు ఇష్టంలేని ప్రభుత్వాలను అస్థిరత కల్పించి పడగొట్టి తనకు అనుకూలమైన ప్రభుత్వాలను నెలకొల్పేందుకు సి ఐ ఏ. గూఢచారి సంస్థను బహుళజాతి కార్పొరేషన్లను ఉపయోగిస్తున్నదన్నారు

ఏదేశమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే శాంతి అవసర మన్నారు సోవియట్ శాంతికోసం పోరాడుతుందని, మన దేశానికి అనేక సందర్భాల్లో సహాయ పడిందని తెలిపారు

కనుక ఇస్కస్ ఉద్యమాన్ని విస్తృత పరచడం ఎంతో అవసరమని ఆయన పేర్కొంటూ సోషలిస్టు ప్రభుత్వాన్ని గురించి కూడా వివరించారు

సభకు ఉయ్యూరు ఆదినారాయణ అధ్యక్షత వహించారు

ముందుగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు ఇస్కస్ ప్రాముఖ్యత వివరించారు పట్టణ ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. బోధయ్య నివేదిక సమర్పించారు.

సభలో చెరుకూరి శ్రీనివాసరావు ప్రసంగించారు

అధ్యక్షులుగా వుయ్యూరు ఆదినారాయణ, కార్యదర్శిగా శ్రీ ఎస రామచంద్రరావు (అడ్వొకేట్) మరో 13 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు (వి.వి)

వర్ణవివక్ష వ్యతిరేక పోరాటానికి సాయం

బోట్స్‌వానా, భారత్‌ల సంయుక్త పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఆఫ్రికాలో వర్ణవివక్షత, అణచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి ఎటువంటి శాస్త్రం లేకుండా పూర్తి సహాయాన్ని అందించవలసిందిగా భారత్, బోట్స్‌వానాలు నేడు ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి

లేకపోతే దక్షిణాఫ్రికా అంతటా వర్ణవివక్ష యుద్ధజ్వాలలో ప్రజ్వరిల్లి ప్రపంచశాంతికి విఘాతం కలిగించగలదని రెండు దేశాలు హెచ్చరించాయి

బోట్స్‌వానా అధ్యక్షుడు సెర్ సెరెట్సె ఖామా ఆయన సతీమణి లేడీ రూత్ ఖామా గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, ఆఫ్రికాఖండంలో జరుగుతున్న పరిణామాలను భారత్ గమనిస్తున్నదన్నారు జింబాబ్వే, నాంబియాల విముక్తికి దక్షిణాఫ్రికాలో జాతి వివక్షత నిర్మూలనకు భారత్ పూర్తి సౌహార్ధ్ర, నైతిక మద్దతును ఆయన ప్రకటించారు

సెరెట్సెతో ప్రధాని భేటీ

బోట్స్‌వానా అధ్యక్షులు సెరెట్సెఖామాతో నేడు ప్రధాని శ్రీమతి గాంధీ రాష్ట్రపతి భవన్‌లో 40 నిమిషాలపాటు భేటీ జరిపారు,

బోట్స్‌వానా చరిత్ర

రక్షణ బడ్జెట్ లేకుండా గల ఒక అసాధారణమైన దేశం బోట్స్‌వానా దీనిచుట్టూ శత్రువైఖరి గల శ్వేతజాతి మైనారిటీ పాలన దేశాలున్నాయి ఆంగోలాతో కొద్దిపాటి ఉమ్మడి సరిహద్దు మాతమే ఈ దేశానికుంది

1966 లో ఇది స్వాతంత్ర్యాన్ని పొందినపుడు దీనిని చాలా దేశాలు దక్షిణాఫ్రికాకు చెందిన దేశంగానే పరిగణించాయి కాని దక్షిణాఫ్రికాతో తర్వాలను బానిసత్వాన్ని వ్యతిరేకించిన మొట్టమొదటి ఆఫ్రికా దేశం యిదే

అంగోలాలో జాతీయ ఐక్యతా ప్రభుత్వం ఏర్పడాలని ఈ దేశం కోరుకున్నది. ఆ విధంగానే అంగోలాలో యం. పి ఎల్. ఎ. ప్రభుత్వాధికారాన్ని గుర్తించింది

కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించాలి

శ్రీ ధర్మభిక్షం విజ్ఞప్తి

తిరువూరు, ఏప్రిల్ 4

కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ గతనెల 27 వ తేదీన తిరువూరు తాలూకా కల్లుగీత కార్మికుల సదస్సు తీర్మానించింది

శ్రీ గూండ్లె చిన్న వీరయ్య సదస్సుకు అధ్యక్షత వహించారు. సదస్సు ప్రాముఖ్యతను శ్రీ మిద్దె రాములు వివరించారు.

తొలుత తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు మాట్లాడుతూ తాలూకాలో 10 వేలమంది గీత కార్మికులున్నారని వారికి ప్రత్యామ్నాయం చూపకుండా వృత్తిని తొలగిస్తే అనేక యిబ్బందులకు గురవుతారని చెప్పారు ,

ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ బి ధర్మభిక్షం మాట్లాడుతూ కల్లుగీయడం ఒక పరిశ్రమగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పరిశ్రమ నెలకొల్పేందుకు వృత్తిదారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలన్నారు,

సదస్సులో శ్రీ ఊకయ్యగౌడ్ (నల్గొండ జిల్లా) ప్రసంగించారు,

శ్రీ నాగులు జగన్నాధం అధ్యక్షులుగా శ్రీ మిద్దెరాములు కార్యదర్శిగా మరో 15 మందితో తాలూకా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. (వి. వి.)

కాకినాడ వైద్య కళాశాల విద్యార్థుల ఆదర్శ సేవ

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 4

ఏలూరు తాలూకా భీమడోలు సమితి గ్రామంలో వైద్యశిబిరం ప్రారంభించి పది రోజులు నడిపి 8000 మంది రోగులకు వైద్య సహాయం, 1860 మంది పల్లెలకు ఆరోగ్య పరీక్ష జరిపిన కాకినాడ వైద్యకళాశాల విద్యార్థుల కృషిని అధికారులు, అనధికారులు, గ్రామీణ ప్రజలు విశేషంగా ప్రశంసించారు శిబిరాన్ని నిర్వహించింది డాక్టర్ రాఘురావు

జిల్లా వైద్య శాఖాధికారి శ్రీ బి వి. కె సోమయాజులు, బి. డి ఓ శ్రీ పి సుబ్బారెడ్డి, సభాధ్యక్షులు శ్రీ వట్టి బంగారయ్య ప్రసంగిస్తూ విద్యార్థుల ఈ ఆదర్శకృషి వారి భావి జీవితాన్ని మంచికోవడానికి గొప్పగా తోడ్పడుతుందన్నారు.

కొల్లేటి లంకల ప్రాంతంలో కొత్త రహదారుల నిర్మాణం

కొల్లేటి లంకల్లో జీవించే పల్లీయులు కనీస సౌకర్యాలు లేకుండా పడుతూ వున్న ఇబ్బందుల దృష్ట్యా ఐదు లక్షలవ్యయంతో కొత్త రోడ్డను నిర్మించాలని జిల్లా స్థాయి కొల్లేటి ప్రాంత అభివృద్ధి కమిటీ నిర్ణయించింది ఇందువల్ల ప్రధాన గ్రామాలు ఒక దానితో మరొకటి సంబంధం కలిగి వుంటుంది చేపలు విక్రయించే వారి సౌకర్యార్థం మార్కెట్ కేంద్రాల్లో షెడులు కూడ నిర్మిస్తారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ జె కె రెడ్డి అధ్యక్షత వహించారు

కొల్లేటి జాలర్లకు పట్టాలు

కొల్లేటి పరస్పరాలగల లంకల్లో జీవించే జాలర్లు 90 మందికి పట్టాలు అందచేశారు. ఒక్కొక్కరికి 30 సెంట్ల చొప్పున 10 గ్రామాలవారికి 675 మంది జాలర్లకు యీ లాభం కలిగింది

రెండున్నరలక్షల వ్యయంతో ఒక్కొక్క చేపల చెరువు ఒక్కొక్క ప్రాంతంలో త్రవ్వి జాలర్లను ఆదుకుంటారు.

చెరువుల త్రవ్వకం కార్యక్రమానికి డి ఆర్ ఓ శ్రీ యస్. కె పహారి ప్రారంభోత్సవం చేశారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హరిజనుల అభ్యున్నతికి రు.16 కోట్లు

గుంటూరుజిల్లా హరిజన మహాసభలో

మంత్రి శ్రీ భాట్టం వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 3

హరిజనుల అభ్యున్నతికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు. 16 కోట్లను ఖర్చుచేయడం జరుగుతుందని హరిజన, గిరిజనసంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న యిక్కడ జరిగిన జిల్లా హరిజన మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు.

గత ఏడాది రు. 10 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. స్వయం ఉపాధి కల్పననిమిత్తం బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం చేయడానికిగాను రు 5 కోట్లను రాష్ట్ర షెడ్యూల్డు కులాల ఆర్థిక కార్పొరేషన్‌కు యివ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

మహాసభ గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరములో ప్రారంభమయింది

ఈ మహాసభను గుంటూరు పట్టణం, జిల్లాలోని వివిధ ప్రాంతములనుండి ఐదు వందలమంది ప్రతినిధులు [illegible].

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ బి. యస్ రామచంద్రరావు, మంత్రి గారిని, ఇతర ప్రముఖులను వేదికపైకి ఆహ్వానించారు.

వేదికపైన మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, తెలుగు అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, రాష్ట్ర హరిజన నాయకులు శ్రీ జియ్యర్ దాసు, శాసన సభ్యులు శ్రీ సి హెచ్ సీదర్ సాహెబ్, జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్ కుప్పురావు, ఆర డి వో శ్రీ కె యస్ శాస్త్రి మున్నగు అధికారులు ఆసీనులయ్యారు.

ఇళ్ళస్థలాల పట్టాలు

అన్నవరం గ్రామంలో 22 వేల రూపాయలతో కొన్న 7 ఎకరముల 30 సెంట ఇళ్ళస్థలాల భూమిని ఒక్కొక్కరికి 8 సెంట్ల చొప్పున 91 మందికి, యామర్రుగ్రామంలో 13 వేల రూపాయలతో కొన్న 2 ఎకరముల 88 సెంట్ల భూమిని ఒక్కొక్కరికి 6 సెంట్ల చొప్పున 81 మంది హరిజనులకు ఇళ్ళస్థలాల పట్టాలను మంత్రి శ్రీ భాట్టం పంచారు

గుంటూరు జార్జిపేటలోని 9 మందికి పాడి పశువులను కొనుగోలు చేయుటానికి ఆంధ్రా బాంక్ సహకారంతో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 9 వేల రూపాయలు, మంగళగిరిలో ఇటుకలు తయారు చేసుకొనుటకు శ్రీ చక్రాల తిరుపతిరాజుకు ఆంధ్రాబ్యాంక్ సహకారంతో అప్పుగా ఇచ్చిన 20 వేల రూపాయల చెక్కులనందచేశారు.

అనంతరం వర్ణాంతర వివాహం చేసుకున్న శ్రీమతి కె విజయలక్ష్మి మహమ్మద అలీఖాన్‌లకు 1000 రూపాయలు మంత్రి అందచేశారు

జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ కె యస్. శర్మ స్వాగతోపన్యాస మిచ్చారు

సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ రాష్ట్ర సభ మూలాలా జరుగుతున్న హరిజన మహాసభలు కేవలం హరిజనులకే ఉద్దేశించబడిన సభలు కావని తరతరాలుగా అట్టడుగున పడి అణగారిపోతున్న పేదవారందరి అభ్యున్నతిని సాధించుటకు ఉద్దేశించిన సభలని అన్నారు

అనంతరం అధికార భాషాకమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ తులాబందుల నాగేశ్వరరావు, శాసన సభ్యులు శ్రీ దొక్కా పేటర్ పాల్, టి అమృతరావు శ్రీ కన్నందాసు రాయం నాందారయ్య, కోటేశ్వరరావు చలపతిరావు డి సుదర్శనం, కలెక్టర్ ఆర్ కుప్పురావులు మాట్లాడారు

కవి సన్మానం

అనంతరం ఎన్న్ర శ్రీ అవందకవి అత్తోటి రత్నకవి, కె వి జాన్, గర్నెపూడి జోసెఫ్ నాదస్వర విద్వాన్ కారంశెట్టి దేవదానం అను జిల్లాహరిజన మహాసభల తరపున శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పండితులు [illegible] సన్మానించారు

మంత్రికి మెమొరాండాలు

గుంటూరులోని గాంధీనగర్ హరిజన సంఘం (రిజిస్టర్డ్) అధ్యక్ష కార్యదర్శులు మెమొరాండం సమర్పిస్తూ మస్తాన్‌దర్గా మాన్యంలో నివసిస్తున్న 600 కుటుంబాలు హరిజన అంబాడీ, ఎరుకల మున్నగు వెనుకబడిన జాతులవారికి వెంటనే శాశ్వత పట్టాలు మంజూరు చేయాలని కోరారు

పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు సంయుక్తంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక మెమొరాండం సమర్పించారు

ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన అత్యవసర పరిస్థితి

— సంజయ్‌గాంధీ

భారేత్ (మీరట్‌జిల్లా), ఏప్రిల్ 4

9 మాసాల అత్యవసర పాలన ''సర్వతో ముఖ ఆర్థికాభివృద్ధికి తోడ్పడిందని యూత్ కాంగ్రెసు నాయకులు శ్రీ సంజయ్ గాంధీ నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

''ఆర్థిక న్యాయం, సామాజిక సమానత్వం'' అనే అంతిమ లక్ష్యం చేరుకోడానికి మన మిప్పుడు శీఘ్రగతిని పయనిస్తున్నామన్నారు.

అన్ని వస్తువుల ధరలు తగ్గిపోతున్నాయని, ఆహారధాన్యాల ధరలు తగ్గడంవల్ల రైతులు దెబ్బతిన్నమాట నిజమేనని ఆయన అన్నారు

ఆహారధాన్యాల ధరలు తగ్గడంవల్ల ఇతర వినిమయ వస్తువుల ధరలుకూడ తగ్గిపోయాయని సమీప భవిష్యత్తులోనే ధరలు నిలకడగా వుంటాయన్న భరోసా భావం ఇప్పుడు ప్రజలలో వున్నదని శ్రీ సంజయ్ గాంధీ అన్నారు

ధరల తగ్గుదల, ఉత్పత్తి పెంపువల్ల దేశం ఆర్థికంగా, పారిశ్రామికంగా పురోగతి చెందడానికి సిద్ధంగా వున్నదన్న విషయం ధృవీకరింపబడుతున్నదని అత్యవసరపరిస్థితి ప్రయోజనాలను పటిష్ఠం చేయడానికి పాలనాయంత్రాంగంతో ప్రజలు సహకరించాలని కోరారు.

బాలల సమగ్ర అభివృద్ధిపథకం అమలుకు నిధులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 4

ప్రస్తుత సంవత్సరంలో బాలల సమగ్ర అభివృద్ధి పథకం అమలుకుగాను బడ్జెట్‌లో కోటి 40 లక్షల రూపాయలు కేటాయించారు

బాలల సమగ్ర అభివృద్ధి పథకాలను చేపట్టే రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ నిధులను గ్రాంట్లుగా మంజూరు చేయడం జరుగుతుందని ఒక అధికార ప్రకటనలో తెలిప

అనకాపల్లిలో బాలల చిత్రకళా ప్రదర్శన

అనకాపల్లి, ఏప్రిల్ 3

అనకాపల్లిలో ఉగాది రోజున స్థానిక శ్రీ బాలానంద సంఘంవారి ఆధ్వర్యాన మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో బాలల ద్వితీయ చిత్రకళా ప్రదర్శన ఏర్పాటైంది

విశాఖపట్నం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ డి దశరథరామయ్యనాయుడు చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు

బాలానంద సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఏ శర్మ వార్షిక నివేదిక సమర్పించారు అధ్యక్షులు శ్రీ గ్రంధి వీరయ్య పోటీలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందచేశారు.

కొండమూరులో అగ్నిప్రమాదం

కొండమూరు, ఏప్రిల్ 3

ప్రకాశంజిల్లా అద్దంకి తాలూకా కొండమూరు గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగినది 20 ఇండ్లు, పశువుల కొట్టములు, గడ్డివాములు మొత్తం సుమారు 50 వేల రూపాయల ఆస్తి అగ్నికి ఆహుతి అయినది. ఒంగోలు అగ్నిమాపకదళంవారు వచ్చి మంటలను ఆర్పివేసి చుట్టుప్రక్కల ఇళ్ళను కాపాడారు,

అద్దంకిలో దొంగల బెడద

అద్దంకి, ఏప్రిల్ 3

అద్దంకిలో గత నెల 29 న బస్టాండుకు దగ్గరలోవున్న వేమూరి వెంకటేశ్వర్లు సెట్టిగారి ఇంట్లో దొడ్డితలుపును బద్దలు కొట్టి గడియతీసి ఇంట్లో ప్రవేశించి 30 సెవర్ల బంగారం రు 1350 00 రొఖం రెండు చేతి గడియారములు తీసుకొని వెళ్ళినారు.

అద్దంకి శివారు చెరువుకొమ్ముపాలెం గ్రామంలో మల్లాడి తంగయ్యగారి ఇంట్లో గత నెల 30 న తేదీ రాత్రి దొంగలు తలుపుఎత్తివేసి చెక్క [illegible]లోవున్న 19 సెవర్ల బంగారు ఆభరణములు తీసుక వెళ్ళినారు. పై రెండు కేసులు పోలీసువారికి రిపోర్టుచేయగా టి. వి. రాఘవరావు సర్కిల్) పర్యవేక్షణ క్రింద శ్రీ వెంకటరెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు జరుపుతున్నారు. (వి. వి.)

మణుగూరులో 55 వేసెక్టమీ ఆపరేషన్లు

బూర్గంపహాడ్ ఏప్రిల్ 3

బూర్గంపహాడ్ సమితిలోని మణుగూరు క్యాంపులో 55 వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు.

ఈ కార్యక్రమాన్ని సమితి సిబ్బంది ఆధ్వర్యాన కుటుంబ నియంత్రణ రెవిన్యూ అధికార్ల సహకారం నిర్వహించారు

గతనెల 27 వ తేదీన కొత్తగూడెం సింగరేణి కాలరీస్ అడిషనల్ జనరల్ మేనేజర్ శ్రీ సుబ్బయ్య ఆపరేషన్లు చేయించుకొన్నవారికి నగదును, దోవతులను పంచి పెట్టారు.

బి డి వో శ్రీ వి వి ఆర్. అంజనేయులు వందన సమర్పణ చేశారు

ఆసుపత్రి నూతన భవనానికి ప్రారంభోత్సవం

నిడదవోలులో

నిడదవోలు, ఏప్రిల్ 4

నిడదవోలులో డాక్టరు బి అప్పారావు గారిచే నడుపబడుచున్న కుమార నర్సింగ్ హోంకు మూడు అంతస్తులు కలిగి విశాలమైన ప్రదేశములో ఆధునాతన పద్ధతిలో నిర్మించిన ఆసుపత్రిభవనానికి మార్చి 26 వ తేదీని ఉస్మానియా ఆసుపత్రి సర్జన్ డా॥ యస్. శ్రీనివాసులరెడ్డి (హైదరాబాదు) ప్రారంభోత్సవం చేశారు

ఆ సందర్భములో జరిగిన సభకు డా॥ పి లక్ష్మణరావు (యం డి) కార్డియాలజిస్టు, కె జి హెచ్ (విశాఖ) అధ్యక్షత వహించారు,

తొలుత పారిశ్రామికవేత్త శ్రీ కొత్తపల్లి రామారావు స్వాగతం చెప్పారు. సభకు వచ్చిన ప్రముఖ డాక్టర్లను ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ ఈడ్పుగంటి సత్యనారాయణ పరిచయం చేశారు

దేశంలో సత్వర సాంఘిక ఆర్థిక సంస్కరణలు

ప్రధానిని బలపరిస్తే సాధ్యమని శ్రీ బారువా వెల్లడి

గాంగ్‌టక్, ఏప్రిల్ 4

దేశంలో త్వరితంగా సాంఘిక, ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడానికి వీలుగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బలపరచవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బారువా నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సామాన్యుడి జీవన పరిస్థితులు మెరుగుపరచే విషయంలో ఆమె ఎంతో ఆసక్తి ప్రదర్శిస్తున్నారనీ, 20 అంశాల కార్యక్రమం పేదప్రజలకు సహాయ పడేందుకే ఉద్దేశింపబడిందని చెప్పారు

సిక్కింలో రెండురోజుల పర్యటనకు శ్రీబారువా యిక్కడకు వచ్చారు పట్టణం మధ్యలో మృతవీరుల సంస్మరణ దినం సందర్భంగా జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగించారు

ఉలవపాడు ఆరోగ్య కేంద్రానికి ప్రథమ స్థానం

ఉలవపాడు ఏప్రిల్ 3

ప్రకాశంజిల్లాలో కుటుంబ నియంత్రణ మాసోత్సవాల సందర్భంగా ఉలవపాడు ఆరోగ్య కేంద్రం 135 ఆపరేషన్లు చేసి ద్వితీయ స్థానం పొందింది.

ఉలవపాడు సమితి బి డి ఓ శ్రీ కె సుబ్రహ్మణ్యం నిర్విరామ కృషి డాక్టరు ఎల్ మాలకొండయ్య జిల్లా విద్యావిస్తరణాధికారి శ్రీ రంగారెడ్డి సహకారంతో ఈ ఆపరేషన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు.

క్రీడారంగం

పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లోనే మూడవ క్రికెట్ టెస్ట్

జార్జిటవున్, ఏప్రిల్ 4

వాతావరణ పరిస్థితి మెరుగుపడే అవకాశం లేనందున భారత్ వెస్టిండీస్‌ల మధ్య జార్జిటవున్‌లో జరగాల్సిన మూడవ క్రికెట్ టెస్టు మ్యాచ్‌ను పోర్టు ఆఫ్ స్పెయిన్‌కు మార్చటానికి వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఏర్పాట్లు చేస్తున్నది

ఈ సూచనను పరిశీలించేందుకు గయానా క్రికెట్ అధికారులు ఈ రోజు సమావేశం కానున్నారు

వర్షంవల్ల మ్యాచ్ ఆగిపోతే రు 8 లక్షల మేరకు నష్టంవచ్చే అవకాశ మున్నందున వెస్టిండీస్ క్రికెట్ బోర్డు పై ప్రతిపాదన చేసింది

ఈ మార్పు జరిగితే అది భారత జట్టుకు అనుకూలంగా వుంటుంది.

ఇందుకూరిపేటలో రు. 12 వేల రుణాల పంపిణీ

నెల్లూరు, ఏప్రిల్ 3

ఇండియన్ బ్యాంక్ ఇందుకూరిపేట బ్రాంచివారు బలహీనవర్గాలకు చెందిన 51 మందికి మంజూరుచేసిన రు 12 750 ల విలువగల అప్పు మంజూరు పత్రాలను శాసన మండలి సభ్యులు శ్రీ జి. రామచంద్రారెడ్డి వారికి అందచేశారు.

ఇందులో చిన్న చిన్న వ్యాపారులు సన్నకారు రైతులు, పాలు అమ్ముకొనే వారున్నారు

ఈ సందర్భంగా బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీ టి పాండురంగారావు మాట్లాడుతూ బలహీనవర్గాల సంక్షేమం కొరకే ఇండియన్ బ్యాంక్ అతితక్కువ వడ్డీంపై రుణాలిస్తుందన్నారు గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులను ఏర్పాటుచేసే సమయంలో స్థానికులకు ఉద్యోగాలనిచ్చే విషయాన్ని పరిశీలిస్తా మన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బలహీనవర్గాల వారికి రుణాలను ఇంకా అధికంగా యిచ్చేందుకు వీలుగా అభ్యుదయ రైతులు తమ మిగులు ధనాన్ని బ్యాంకులలో డిపాజిట్ చేయాలనికోరుతూ, ఆయన రు. 25 వేలను డిపాజిట్ చేస్తానని ప్రకటించారు. అలాగే ఒక అభ్యుదయ రైతు శ్రీ కె కోదండ రామిరెడ్డి రు 10వేలను బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తానని ప్రకటించారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ జి రహీం, శ్రీ వై. బాలకృష్ణారెడ్డిలు ప్రసంగించారు

తొలుత బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీ ఎస్ రామకృష్ణ స్వాగతం పలికారు

శ్రీ యస్. సయ్యద్ అహమ్మద్ వందన సమర్పణ చేశారు

మైపాడులో రుణాల పంపిణీ

మైపాడులో 91 మంది మత్స్యకారులకు రు 45,500 ల విలువగల అప్పు మంజూరు పత్రాలను శాసనమండలి సభ్యులు శ్రీ జి. రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు.

ఈ రుణాలను యస్. బి. ఐ. మైపాడు బ్రాంచివారు మంజూరు చేశారు.

నెల్లూరు బ్రాంచి బ్యాంకు మేనేజరు శ్రీ జి యస్. ఆర్. అంజనేయులు అతిథులకు స్వాగతం పలికారు

మైపాడు బ్రాంచి మేనేజర్ శ్రీ డి ఎల్ నారాయణరావు వందన సమర్పణ చేశారు.

కావలిలో రుణాల పంపిణీ

ఇండియన్ బ్యాంకు కావలి బ్రాంచివారు బలహీనవర్గాలకు చెందిన 55 మందికి మంజూరు చేసిన రు 48 వేల విలువగల అప్పు మంజూరు పత్రాలను రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ సి ప్రకాశరెడ్డి వారికి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సబార్డినేట్ జడ్జి శ్రీ ఇ వరదారెడ్డి అధ్యక్షత వహించారు

ఈ సందర్భంగా రీజనల్ బ్రాంచి మేనేజర్ శ్రీ టి పాండురంగారావు, సబార్డినేట్ జడ్జి శ్రీ వరదారెడ్డి, శ్రీ సి. ప్రకాశరెడ్డి ప్రసంగించారు.

బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీ కె రామమూర్తి అతిధులకు స్వాగతం పలికారు.

తొలుత శ్రీ టి పాండురంగారావు 2 లక్షల రూపాయల విలువగల ఫిక్సెడ్ డిపాజిట్‌లను 5 గురికి పంపిణీ చేశారు

బ్రాంచి మేనేజర్ శ్రీ కె రామమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది (వి వి.)

బిలాస్‌పూర్‌లో జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

బిలాస్‌పూర్, ఏప్రిల్ 4

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న జాతీయ బ్యాడ్మింటన్ పోటీలలో 10 రాష్ట్రాలకు రైల్వేలకు చెందిన 80 మంది ఆటగాళ్ళు పాల్గొన నున్నారు.

రైల్వేలకు చెందిన సురేష్‌గోయల్, పశ్చిమ బెంగాల్ ఛాంపియన్ కాజల్‌సాహా, సుబ్రతా బెనర్జీలు, బొంబాయికి చెందిన పదీప్ గాంధీలు యీ పోటీలలో పాల్గొన నున్నారు.

రాజస్థాన్ - కేరళమధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ డ్రా

త్రిచూర్‌లో రాజస్థాన్ పోలీస్- కేరళ రాష్ట్ర విద్యుత్‌బోర్డు జట్లమధ్య నేడు తిరిగి జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ డ్రాగా ముగిసింది,

ఈ పోటీ తిరిగి రేపు జరుగుతుంది

ఢిల్లీ జర్నలిస్టులకు తిరిగి స్వామినాథన్ కప్పు

ఢిల్లీ జర్నలిస్టుల క్రికెట్ జట్టు, పార్లమెంటేరియన్‌ల జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించి స్వామినాథన్ కప్పును తిరిగి సాధించింది.

సత్తుపల్లిలో పవర్ ప్రింటింగ్ ప్రెస్

సత్తుపల్లి, ఏప్రిల్ 3

ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో స్థానిక ప్రముఖ వర్తకులు శ్రీ ప్రకాశరావుసారథ్యంగా ఆధునాతన పరికరాలతో పవరు ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించారు.

దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యం కలిగింది

తాలూకా బ్యాంక్ ఎంప్లాయీస్ సంఘ సమావేశం

సత్తుపల్లి తాలూకా బ్యాంక్ ఉద్యోగుల కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం స్థానిక వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ ఆవరణలో ఈ నెల 2 వ తేదీన జరిగింది.

సమావేశానికి కమిటీ అధ్యక్షులు శ్రీ దుక్కాంగధరరావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణరావు కమిటీ లక్ష్యాలను గురించివివరించారు

అనంతరం 12మందితో నూతన కో ఆర్డినేషన్ కమిటీని ఎన్నుకొన్నారు. బ్యాంక్ ఉద్యోగులకు కూడ ఇండ్లస్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరుతూ సమావేశం తీర్మానించింది.

సత్తెనపల్లిలో 'విశంకా' నర్సింగ్ హోం

సత్తెనపల్లి, ఏప్రిల్ 4

డాక్టర్ యర్రం స్వరాజ్యంచే ఏర్పాటు చేయబడిన "విశంకా" నర్సింగ్‌హోమను డాక్టరు రామవెంకటావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు డాక్టర్ సి కొండారెడ్డి [illegible] ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సాగర్ కాలువల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం ఎస్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు

సభలో శ్రీయుతులు వెంకటావు కొండారెడ్డి హనుమంతరావు, ఎన్ గురవయ్య నరసింహారావు శ్రీమతి ఎం జ్ఞానసుందరమ్మలు ప్రసంగించారు.

డాక్టర్ వై, స్వరాజ్యం వందన సమర్పణ చేశారు

4 వ తరగతి ఉద్యోగుల యూనియన్ ఎన్నికలు

సత్తెనపల్లి తాలూకా నాల్గవ తరగతి వుద్యోగుల సంఘ సమావేశం యిటీవల గుంటూరు జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం భద్రయ్య అధ్యక్షతన జరిగింది

సమావేశంలో 1976 77 సంవత్సరాలకు అధ్యక్షులుగా శ్రీ డి పురుషోత్తం ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఎ, వెంకటేశ్వర్లు ఎస్ బసవరాజు కార్యదర్శిగా శ్రీ అచ్యుత సహాయ కార్యదర్శిగా శ్రీయుతులు ఆర్. జానకి రామారావు, బి. విజయకుమార్, కోశాధికారిగా శ్రీ బి రామారావులను ఎన్నుకున్నారు.

(వి. వి)

విజయ సాధన దశాబ్దం

గ్రామసీమల సౌభాగ్యం

ఈ పది సంవత్సరాల ప్రధాన విజయాలు–గ్రామ ప్రాంత పేదలకు సహాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పెరుగుదల.

- ఊడిగం రద్దు □ గ్రామ ప్రాంతాల అప్పుల మాఫీ □ భూమి హీనులకు భూములు □ రైతులకు ఇంకా ఎక్కువ పరపతి సదుపాయాలు □ మేలిరకం విత్తనాలు, ఎరువులు.
- 1974-75లో వ్యవసాయాభివృద్ధికి బ్యాంకులిచ్చిన అప్పు రు. 785 కోట్లకు పెరిగింది.
- 28,000 గ్రామీణ సహకార సంఘాలు, 1,530 సహకార మార్కెటింగ్ సంస్థలు, 46,000 చవుక ధరల దుకాణాల ద్వారా వాడకం సరుకుల పంపిణీ.
- గ్రామ ప్రాంత పేదలకు 45 లక్షల ఇండ్ల స్థలాల పంపిణీ-అనేక రాష్ట్రాల్లో గృహ వసతి పథకాల నిర్వహణ.
- చిన్న తరహా పరిశ్రమలలో 2,07,000 గ్రామీణులకు ఉపాధి, ఈ పదేండ్లలో ఉపాధి పెరుగుదల 326 శాతం.
- గ్రామ ప్రాంత తపాలాఫీసుల సంఖ్య 91,000లకు పెరుగుదల.)
- 4,068 లక్షల మందికి గ్రామ పంచాయతీలు
- 170 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సదుపాయాలు—ఈ పదేండ్లలో పెరుగుదల దాదాపు 300 శాతం.
- 60 శాతం మేరలో మేలిరకం గోధుమ, 25 శాతం మేరలో ఎక్కువ దిగుబడినిచ్చే వరి పండించటం.









davp 76/740

'భారత్ ప్రయోజనాలకు నేపాల్ నష్టం కలిగించదు'

ప్రధాని డాక్టర్ తులసిగిరి స్పష్టీకరణ

ఖాట్మండూ ఏప్రిల్ 4

భారత్-నేపాల్‌ల మధ్య ఒకవేళ వివాదగ్రస్త అభిప్రాయభేదాలు ఏర్పడినప్పటికీ భారతదేశ ప్రయోజనాలకు నేపాల్ ఎన్నడూ నష్టం కలిగించదని నేపాల్ ప్రధానమంత్రి డాక్టర్ తులసిగిరి నేడు చెప్పారు.

ఉభయదేశాల మధ్య కొన్ని తీవ్ర సమస్యలు వున్నప్పటికి పరస్పరం చర్చించుకుని ఒకరి అభిప్రాయాలను మరొకరు వింటే, ఆ సమస్యలు పరిష్కారం కాకుండా వుండవని ఇక్కడ పత్రికాగోష్టిలో చెప్పారు. ఏప్రిల్ 7 వ తేదీన ఆయన భారత దేశ పర్యటనకు బయలుదేరుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని, 3 రోజుల ముందే ఈ పత్రికాగోష్టి జరిపారు.

ఈ సంవత్సరం జనవరిలో భారత విదేశాంగమంత్రి శ్రీ వై.బి. చావన్ ఖాట్మండు పర్యటన తర్వాత ఉభయదేశాల సంబంధాలు బాగుపడాయని చెప్పారు. భారత దేశంతో నేపాల్‌కు చిత్తశుద్ధితో కూడిన స్నేహ సంబంధాలున్నాయని చెప్పారు.

భారతదేశంతో సహకారం స్నేహం విశ్వాసక్రమాన్ని పటిష్టపరచటం చేసుకోడానికే తాను భారత్ వెళుతున్నానని ఆయన చెప్పారు

స్థిరమైన ద్వైపక్ష సంబంధాల స్థాపనకు ప్రాతిపదిక ఏర్పరచుకోడానికే తాను భారత్ వెడుతున్నాననీ ప్రధానంగా ఆ అంశంపైనే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సంప్రతింపులు జరుపుతామని ఆయన చెప్పారు

సంబంధాలు ఏర్పడితే, తర్వాత వాణిజ్య, పరస్పర సహకార సంబంధాలు నెలకొంటాయనీ చెప్పారు.

కనకదుర్గా టాకీస్ (Non-A/c) విజయవాడ
నూతన మేనేజిమెంటుతో 7-4-76 నుండి
ఆదిత్య చిత్రవారి ఈస్టమన్ కలర్ చిత్రం
"మనుషులంతా ఒక్కటే"
చిత్రంతో ప్రారంభించబడుచున్నది
గమనిక: లోగడ తెలియపర్చినట్లుగాక, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రేట్లు ఈ క్రిందివిధంగా సవరించబడినవి
రు. 2-60, 2-00, 1-40, 0-70.

ఎక్కువ, తక్కువ చెల్లించవద్దు
సరియైన ధర చెల్లించండి
డిఫెన్స్ ఆఫ్ ఇండియా ప్యాకేజ్డ్ కమాడిటీస్ చట్టం ప్రకారం నిర్ణీతధరలు

	మామూలు	చల్లనిది
గోల్డు స్పాట్	రు. 1-00	రు. 1-10
లిమ్కా	రు 1-00	రు. 1-10
కిస్మత్	రు. 1-00	రు. 1-10
పెపినో	రు. 1-00	రు. 1-10
బిస్లెరి మినరల్ సోడా	రు. 0-40	రు. 0-50

విజయవాడలోని ధరలు
విజయవాడ బాట్లింగ్ కంపెనీ లిమిటెడ్
3/131-ఎ, ఏలూరు రోడ్ - రామవరప్పాడు

చాలా తేలిక-ఎంట్రీ ఫీ లేదు
ఎమేజింగ్ పాప్యులారిటీ కంటెస్ట్
మొత్తం 58 నమూనా

7	22	19	10
17	12	13	16
14	15	18	11
20	9	8	21

మొదటి బహుమతి: 1 జెట్ బన్‌సెట్ లేక రు 5000 00 నగదు. 2 వ బహుమతి: రు 275/- లు చేసే 3 బాండ్ ఎవనస్ హి. ఫ ట్రాన్సిస్టరు 20 వరకు ధరకే 3 కన్సొలేషన్ బహుమతులు 250 లేక ఎక్కువ లక్కీ ఫ్యాన్సీ అమెరికన్ డిజైన్ చీరలు లేక పాంటు ముక్కలు రు 120/-లు చేసేవి వరకు. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది మీరు చేయవలసినది: నమూనాలో యిచ్చిన విధంగా సాదా కాగితంపై 16 గదుల చక్రం తయారు చేయాలి 8 (ఎనిమిది) నుండి 3 (ఇరువది మూడు) వరకు గల అంకెలను ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి మూలగా, నిలువుగా అడ్డంగా ఎటుచూసినా మొత్తం 62 వచ్చునట్లు పూరించాలి ఫలితాలు తరువాత గెలుపొందిన వారికి బహుమతి కొరకు పోస్టేజి ప్యాకింగ్ చార్జీలు పంపమని తెలియజేయబడుతుంది ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపండి. ఫలితాలకు 25 పైసల స్టాంపులు పంపండి ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపాలి దావాలు అన్నీ ఢిల్లీ కోర్టులో చివరి ముగింపు తేదీ. 21-4-76

Director : LUCKY TEXTILES (VA-21).
P. B. 4547, Delhi - 110016.

టెండరు నోటీసు

మంత్రిపాలెం గ్రామపంచాయతీ

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా మంత్రిపాలెం గ్రామ పంచాయతీలో ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకుగాను ది 7-4-1976 తేదీ సాయంత్రం 2 గంటలకు పంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని సీలువేసిన టెండర్లు తీసికొనబడును అదేరోజు సాయంత్రం [illegible]-30 గంటలకు టెండర్లు తెరవబడును ఇతర షరతులు పని దినములలో ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవలెను

క్ర నెం	పని పేరు	ఎస్టిమేటు	డిపాజిటు
		రు పై.	రు పై
1.	ఉల్లిపాలెం రామమందిరం రోడ్డు రిపేరు	1400.00	70.00
2	రాయుడుగారి అంకదొంక రిపేరు	3500.00	175.00
3	కంతేటివారి పాయఖానా బజారు రిపేరు	2200.00	110.00
4	వాయుబ్రాహ్మణ బజారు రిపేరు	4850.00	245.00
5	ఉటవాలెం కొత్త మాలపల్లి శ్మశానమునకు మట్టితోలి లెవలు చేయుట	2000.00	100.00
6	బొడ్డువానిపాలెం హరిజనవాడలోని బజారులకు మట్టితోలి లెవలు చేయుట	3000.00	150.00
7	మంత్రిపాలెం లైబ్రరీవద్ద R.C.C. కల్వర్టు నిర్మించుట	3700.00	185.00
8	మంత్రిపాలెం హరిజనవాడ కావలి జెమ్ము ఇంటివద్ద R C C కల్వర్టు కట్టుట	4600.00	230.00
9	మంత్రిపాలెం ఉత్తరవైపు బజారులో R.C.C. కల్వర్టు కట్టుట	3700.00	185.00

(సం) ఎస్. కృష్ణమూర్తి,
కార్యనిర్వహణాధికారి
మంత్రిపాలెం పంచాయతి మంత్రిపాలెం
1-4-1976.

వర్ధమాన దేశాలకు సాంకేతిక నైపుణ్యం

భారత్‌లో ప్రాంతీయ కేంద్ర స్థాపనకు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

వర్ధమాన దేశాలకు సాంకేతిక నైపుణ్యాన్ని అందచేయడానికి ప్రప్రథమ అంతర్జాతీయ ప్రాంతీయ కేంద్రాన్ని మనదేశంలో నెలకొల్పడంతో వర్ధమాన దేశాలలో త్వరిత గతిని అభివృద్ధి చెందుతున్న భారత సాంకేతిక ఆర్థిక సహకార కార్యక్రమానికి మహత్తర ప్రాధాన్యత లభిస్తుందని భావించబడుతోంది.

భారతదేశంలో నెలకొల్పాలని ఉద్దేశించబడిన కేంద్రం స్థాపనకు సంబంధించిన వివరాలకు తుదిరూపం యిచ్చేందుకై త్వరలో వివిధ ప్రభుత్వాల సమావేశం జరుగుతుంది భారత ప్రభుత్వం పైకేంద్రానికి స్థలం ఖరీదు భవనం, యితర ప్రాతిపదిక నిర్మాణాలకు అయ్యే ఖర్చునిమిత్తం 10 లక్షల డాలర్ల గ్రాంటు యిస్తానని గత నెలలో ప్రకటించింది కేంద్ర నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయం రు. 6 కోట్లలో పై మొత్తం ఆరింట ఒకవంతు వుంటుంది

ఐరాస అభివృద్ధ్యోన్ముఖ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో సాంకేతిక నైపుణ్యం అందజేసేందుకై నెలకొల్ప తలపెట్టిన పలు ప్రాంతీయ కేంద్రాలలో భారతదేశంలో నెలకొల్ప తలపెట్టిన కేంద్రం మొట్టమొదటిది గత సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన ఆసియా పసిఫిక్ ప్రాంత ఆర్థిక, సాంఘిక కమిషన్ 31వ సమావేశంలో భారతదేశంలో ప్రాంతీయ కేంద్ర స్థాపనకు ప్రతిపాదన చేసింది. ఆ ప్రతిపాదనను సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి.

బస్సు ప్రమాదంలో ఇద్దరు మృతి

16 మందికి గాయాలు

మద్రాసు, ఏప్రిల్ 5

పల్లవన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన ఒక బస్సు మొన్నరాత్రి ఇక్కడకు సమీపంలో ఒక ఎడ్లబండిని ఢీకొనటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు.

ఈ ప్రమాదంలో మరో 16 మంది గాయపడ్డారు వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా వుంది.

ఒక దేవాలయంవద్ద జరిగిన ఉత్సవాలలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు ఎద్దులుకూడా మరణించాయి.

బస్సుడ్రైవరును పోలీసులు కస్టడీలో తీసుకున్నారు

మెట్రిక్యులేషన్ రద్దు

యస్. వి. యూనివర్శిటి నిర్ణయం

తిరుపతి, ఏప్రిల్ 4

ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి మెట్రిక్యులేషన్ పరీక్ష పద్ధతిని రద్దు చేయడానికి శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటి నిర్ణయించింది అయితే తప్పిన అభ్యర్థుల సౌకర్యానికి గాను ఈ సంవత్సరం అక్టోబరులోను వచ్చే ఏప్రిల్‌లోను మెట్రిక్ పరీక్షలు జరుపుతారు.

కమిషన్ ప్రాతిపదికపై స్టాంపుల అమ్మకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఇకమీదట విదేశాల్లో భారత తపాలా బిళ్ళలను కమిషన్ ప్రాతిపదికపై అమ్ముతారు.

స్టాంపుల అమ్మకం అభివృద్ధికై కమ్యూనికేషన్ మంత్రిత్వశాఖ ఆమోదించిన పెక్కు పథకాలలో ఇదొకటి

విదేశాల్లో స్టాంపుల అమ్మకం ఏజెన్సీల సంఖ్యను పెంచాలని నిర్ణయించారు

సోవియట్‌కు భారత్ చే రు. 4 కోట్ల విలువగల మాట్రిస్‌లు సరఫరా

మాస్కో, ఏప్రిల్ 5

ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న భారత్-సోవియట్ ఆర్థిక శాస్త్రీయ సాంకేతిక సహకార సంయుక్త కమిషన్ సమావేశంలో రూపొందించబడుతున్న ఉత్పత్తి సహకార ఏర్పాటులో భాగంగా సోవియట్ యూనియన్‌కు, భారతదేశం ఐదువేల మ్యాట్రిస్‌లను సరఫరా చేస్తుంది. వాటి ఖరీదు 4 కోట్లు వుంటుంది.

ఎలక్ట్రానిక్స్ రంగంలో విస్తృత ఉత్పత్తి సహకారంలో ప్రారంభంగా యీ వాణిజ్యంపట్ల భారతీయవర్గాలు సంతృప్తి వ్యక్తం చేశాయి

సోవియట్ యూనియన్‌నుండి భారతదేశం వాటికి బదులుగా ఏం కొనుగోలు చేస్తుందన్న అంశంపై తర్వాత చర్చించవలసివుంది. కాని గత రెండువారాలుగా జరుగుతున్న సంయుక్త కమిషన్ సమావేశం అనంతరం రేపు జరిగే ఒప్పందంలో, మ్యాట్రిస్‌ల కొనుగోలు విషయం పేర్కొనవచ్చునని భావిస్తున్నారు

పరిహారం ప్రాతిపదికపైన తొలిసారిగా వ్యవసాయ సరకుల ఉత్పత్తి సహకార పథకాల విషయం-పైనకూడా చర్చలు జరుగుతాయని, ప్రారంభంలో భారత్ [illegible], ఆముదం గింజల ఉత్పత్తి విస్తరణపై ఒప్పందం కుదుర్చుకుంటారు

యుగోస్లావియాలో సోవియట్ యూనియన్ సహాయంతో నిర్మింపబడుతున్న, అల్యూమినియం పరిశ్రమకు భారతదేశం ఎలక్ట్రోలైజర్ బాండాల సరఫరాకు యీ వారం ప్రారంభంలో ఒప్పందాలపై సంతకాలు చెయ్యడం, తృతీయ ప్రపంచ దేశాల ప్రాజెక్టుల సహకారంలో ప్రధానమైన మార్పు సాధించబడింది.

భారతదేశం బల్గేరియా, తదితర దేశాలలో కోక్ ఓవెన్ బాటరీలకు డోర్ ఫ్రేములు, స్లాబ్ ప్లేట్లు, ఉక్కు కర్మాగారాలకు క్రేన్స్ సరఫరాచేస్తుంది తృతీయ ప్రపంచ దేశాలలోని ప్రాజెక్టులకు వాగన్ ట్రిప్లర్లు కోక్ ఎలెక్ట్రింగ్ క్వెంచింగ్ కార్లు, సెంటరింగ్ ప్లాంట్లకు పరికరాలను కొనుగోలుచేసే విషయమై సోవియట్ యూనియన్ చర్చలు జరుపుతోంది.

రేడియో

బుధవారం ఏప్రిల్ 7
శక 1898 చైత్ర 18

హైదరాబాద్ (ఎ)

405.4 మీ 740 కి హె.

6.00 వందేమాతరం: 6.10 భక్తిరంజని - భగవద్గీత, 6.55 కొత్తపాట: 7.15 జానపద గేయాలు (విజయవాడ నుండి: 7.30 చిత్రసీమ - కులదైవం, వెలుగు నీడలు, శాంతినివాసం, భలేరాముడు, చిరంజీవులు, కైలాష్ వదిన మాయామచ్ఛీంద్ర ఇంటికి దీపం ఇల్లాలే: 8.30 కె ఆర్. సుబ్రహ్మణ్యం గానం: 12.05 కె. ఆర్ సుబ్రహ్మణ్యం - గానం: 12.20 హిందీ పాఠం: 1.00 చిత్రసీమ - మహమ్మదీ బిన్ తుగ్లక్, ఆలీబాబా 40 దొంగలు మంగమ్మ శపథం కథానాయకుని కథ బొమ్మలు చెప్పిన కథ నవరాత్రి 5.30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి): 5.4 లాల్గుడి జి జయరామన్ - వయొలిన్, 7.45 వార్తా వాహిని: 8.00 మీరు కోరిన పాటలు: 8.45 స్వరవల్లరి, 9.45 ధ్వని - సాహిత్య - సంచికా కార్యక్రమం: 10.[illegible]0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందే మాతరం, శుభోదయం. ప్రసార విశేషాలు: 6.10 భక్తిరంజని, దేశభక్తి గేయం, నామావళి: 7.15 జానపద గేయాలు: 7.40 సాహిత్య సుధ: 7.45 చిత్రతరంగిణి: 8.25 కొత్తమలుపు. 11.45 చిత్రతరంగిణి 12.05 కె శేషాద్రి-గానం: 1.10 [illegible]: 1.05 చిత్రతరంగిణి: 2.10 కల్యాలత శ్రోతలు కోరిన పాటలు, 5.30 సంగీతశిక్షణ (సీనియర్లకు). 5.45 లలిత సంగీతం: 6.30 యువవాణి: 7.45 వార్తా వాహిని: 8.15 సీతాపతిగారి సంసారం: 9.45 ధ్వని-సాహిత్య సంచికా కార్యక్రమం: 10.30 ప్రసార సమాప్తి.





19 కేంద్రములలో...100 రోజులు ప్రదర్శింపబడిన సందర్భములో...
11-4-76 తేదీ ఆదివారం సాయంత్రం
విజయవాడ మున్సిపల్ స్టేడియంగ్రౌండ్స్‌లో
శతదినోత్సవ వేడుకలు జరుగును!
110 వ రోజు
సురేష్ ప్రొడక్షన్స్
సోగ్గాడు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి.రామానాయుడు దర్శకత్వం: కె.బాపయ్య
ఆంధ్ర-సీడెడ్ నవయుగ నైజాం విజయసురేష్ పిక్చర్స్
NVKR

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషరు: టి వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి రాఘవాచారి: ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-520004 R. NO. 138/57